1

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ

సోమవారం | జనవరి 15, 2024 | www.navatelangana.com

అక్షర హైస్కూల్‌లో సంక్రాంతి సంబరాలు



నవతెలంగాణ-నల్గొండటౌన్

నల్లగొండ పట్టణంలోని అక్షర హైస్కూల్‌లో సంక్రాంతి సంబరాలు ఆదివారం నిర్వహించారు. సందర్భంగా విద్యార్థులు వివిధ రకాల వేషాధారణ పాత్రలు నిర్వహించారు. వివిధ పాత్రలో కనబరిచిన విద్యార్థులకు పాఠశాల యజమాన్యం బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్, డైరెక్టర్ నాగేందర్, ప్రిన్సిపల్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సంప్రదాయాలకు నిలయం సంక్రాంతి: వేముల పుష్ప

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



తెలుగువారి సాంప్రదాయాలకు నిలయం సంక్రాంతి పండుగ అని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సతీమణి వేముల పుష్ప పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలో సత్రం బడి ఆవరణలో హై స్కూల్ రోడ్‌లో వేరువేరుగా మహిళలకు సంక్రాంతి రంగవల్లిక పోటీలు నిర్వహించారు. విజేతలకు ఆమె బహుమతి ప్రదానం చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాధారపు బిక్షపతి విజయలక్ష్మి, సర్పంచ్ స్రవంతి మాజీ సర్పంచ్ లు పుల్లెంల అచ్చా లు గౌడ్, దూదిమెట్ల సత్తయ్య, నాయకులు సట్టు. సత్తయ్య. బోడ శంకర్ ,సిలువేరు హేమలత గిరి, జేరిపోతుల భారత్ గౌడ్, మట్టిపల్లి శ్రీనివాస్ యాదవ్, జిల్లా మహేష్ మంద స్వామి, గాని బకరం జానీ, సర్వర్ అలీ పాల్గొన్నారు.

తనయుల ఎంట్రీకి.. తండ్రుల తంటాలు..!

- ఆ నేతలు దీపం ఉండగానే ఇంటిని చక్క బెట్టుకుంటున్నారా..?

నవతెలంగాణ-నల్లగొండటౌన్

ఎంపీ ఎన్నికలే లక్ష్యంగా తనయులను బరిలోకి పార్లమెంట్ ఎన్నికల్లో తనయుల పొలిటికల్ ఎంట్రీకి తండ్రులు తంటాలు పడుతున్నారా..? ఆ నేతలు దీపం ఉండగానే ఇంటిని చక్క బెట్టుకుంటున్నారా..? వచ్చే ఎంపీ ఎన్నికలే లక్ష్యంగా తనయులను బరిలోకి దింపనున్నారా..? అంటే ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే అదే విధంగా కనిపిస్తున్నాయి. ఒక్క ఎంపీ స్థానం పైనే ఇద్దరు సీనియర్ నేతలు గురి పెట్టారు.తనయుల పొలిటికల్ ఎంట్రీకి తలపండిన రాజకీయ నేతలు ఎత్తుకు పైఎత్తులు వేస్తున్నారు...

తనయులను వచ్చే ఎన్నికల్లో ఎంపీలుగా అరంగ్రేటం చేసేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ ముఖ్య నేతలు సిద్ధమయ్యారు. తనయుల పొలిటికల్ ఎంట్రీకి ఆ నేతలు తంటాలు పడుతున్నారు. రాజకీయాల్లో తల పండిన ఈ నేతలు.. కొడుకులను రాజకీయ నేతలుగా తీర్చిదిద్దే పనిలోపడ్డారు. పార్లమెంట్ ఎన్నికలే లక్ష్యంగా ఈ పొలిటికల్ దిగ్గజాలు వ్యూహ రచన చేస్తున్నారు. దీపం ఉండగానే ఇంటిని చక్క పెట్టు కోవాలనే నానుడిని నల్లగొండ జిల్లా రాజకీయ నేతలు నిజం చేస్తున్నారు. తనయులను వచ్చే ఎన్నికల్లో ఎంపీలుగా అరంగ్రేటం చేసేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ ముఖ్య నేతలు సిద్ధమయ్యారు. తనయుల పొలిటికల్ ఎంట్రీకి ఆ నేతలు తంటాలు పడుతున్నారు. రాజకీయాల్లో తల పండిన ఈ నేతలు.. కొడుకులను రాజకీయ నేతలుగా తీర్చిదిద్దే పనిలోపడ్డారు. పార్లమెంట్





ఎన్నికలే లక్ష్యంగా ఈ పొలిటికల్ దిగ్గజాలు వ్యూహ రచన చేస్తున్నారు. రాష్ట్ర రాజకీయాల్లో దిగ్గజ నాయకుడు.. తల పండిన నేత. ఏడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి రాష్ట్రంలోనే అత్యధిక కాలం మంత్రిగా పనిచేసిన ఘనాపాటి. ఆ నేత మరో తనయుడి పొలిటికల్ ఎంట్రీకి తహతహలాడుతున్నాడు. ఆయన ఎవరో కాదు సీఎల్పీ మాజీ నేత, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జానారెడ్డి. వయో భారంతో పొలిటికల్ రిటైర్మెంట్ తీసుకున్న జానారెడ్డి.. తన చిన్న కొడుకు జైవీర్ రెడ్డిని అసెంబ్లీ ఎన్నికల్లో నాగార్జున సాగర్ నుంచి పోటీ చేయించి ఎమ్మెల్యేగా చేశాడు. మరో తనయుడు రఘువీర్ రెడ్డిని అసెంబ్లీ ఎన్నికల్లో మిర్యాలగూడలో పొలిటికల్ ఎంట్రీకి ప్రయత్నం చేసిన%వ% సాధ్యం కాలేదు. ఇద్దరి కొడుకులకు టికెట్ ఇచ్చేందుకు పార్టీ అధిష్టానం అంగీకరించ లేదు. ఇపుడు రఘువీర్ రాజకీయ భవిష్యత్తు కోసం జానారెడ్డి స్కెచ్ లు వేస్తున్నాడు. ఇందులో భాగంగానే నల్లగొండ లోక్ సభ స్థానంపై సీనియర్ నేత జానారెడ్డి కన్నేశాడు.



అవసరమైతే తాను నల్లగొండ ఎంపీగా పోటీ చేస్తానని జానారెడ్డి ప్రకటించారు. తనయుడు రఘువీర్ రెడ్డి కోసం సీఎం రేవంత్ రెడ్డితో ఉన్న సంబంధాలతో ఎంపీ టికెట్ సాధించాలని ప్లాన్ చేస్తున్నాడు. నల్గొండ ఎంపీ సెగ్మెంట్ పరిధిలో కమ్యూనిస్టులు, కాంగ్రెస్ మధ్యనే పోటీ జరిగినప్పటికీ ఎక్కువ సార్లు కాంగ్రెస్ గెలిచింది. ఈ పార్లమెంట్ సెగ్మెంట్లో ఉన్న ఏడు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ కు పట్టుంది. రాష్ట్రం ఏర్పడ్డాక జరిగిన రెండు ఎన్నికల్లోనూ కాంగ్రెస్ గెలిచింది. నిన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో కూడా నల్లగొండ పార్లమెంటు పరిధిలోని ఏడు స్థానాల్లో ఆరింటిని కాంగ్రెస్ కైవసం చేసుకుంది. ఇక్కడి నుంచి తనయుడు రఘువీర్ రెడ్డిని బరిలోకి దించితే విజయం ఖాయమని.. రాజకీయ భవిష్యత్తుకు బాటలు వేసినట్టుగా ఉంటుందని జానారెడ్డి భావిస్తున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మరో సీనియర్ నేత, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తనయుడు అమిత్ రెడ్డి పొలిటికల్ ఎంట్రీ కి రంగం సిద్ధం చేశారు. ఇప్పటికే తన తాత గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ పేరుతో నల్గొండ, మునుగోడు నియోజక వర్గాల్లో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. నిన్నటి శాసనసభ ఎన్నికల్లో తనయుడీ పొలిటికల్ ఎంట్రీకి గుత్తా సుఖేందర్ రెడ్డి చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. నల్లగొండ, మునుగోడు నుంచి టికెట్ కోసం ప్రయత్నించినా దక్కలేదు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో దేవరకొండ బీఆర్ఎస్ ఇన్‌చార్జీగా అమిత్ వ్యవహరించాడు. అయితే పార్లమెంట్ ఎన్నికల్లోనైనా తనయుడు పొలిటికల్ ఎంట్రీకి గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రయత్నిస్తున్నాడు. ఇందుకోసం తనయుడు అమిత్ రెడ్డికి నల్లగొండ బీఆర్ఎస్ ఎంపీ టికెట్ ఆశిస్తున్నాడు. బీఆర్ఎస్ అధినేత కూడా అమిత్ కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. రాష్ట్రం ఏర్పడిన తర్వాత నల్లగొండ ఎంపీ స్థానం నుంచి బీఆర్ఎస్ ఖాతా తెరవలేదు. కానీ నల్లగొండ ఎంపీ స్థానం నుంచి గుత్తా సుఖేందర్ రెడ్డి గతంలో మూడుసార్లు ఎంపీగా గెలిచారు. నల్లగొండ పార్లమెంటు పరిధిలోని అన్ని నియోజక వర్గాల్లో గుత్తాకు అనుచర వర్గం ఉంది. నల్లగొండ పార్లమెంటు నియోజక వర్గంలో తనకు ఉన్న సత్సంబంధాలు అమిత్‌కు కలిసి వస్తాయని గుత్తా సుఖేందర్ రెడ్డి భావిస్తున్నారు. మొత్తానికి వారసుల పొలిటికల్ ఎంట్రీ కోసం తలపండిన తండ్రులు తంటాలు పడుతున్నారు. వయోభారం మీద పడుతున్న నేపథ్యంలో ఈ రాజకీయ దిగ్గజాలకు కొడుకుల రాజకీయ భవితవ్యంపై బెంగ పెట్టుకున్నారు. కాలం కలిసి వచ్చి పార్లమెంటులో తనయులు అడుగు పెట్టాలన్న వీరి కోరిక నెరవేతుందో లేదో వేచి చూడాలి..!



మానసికోల్లాసానికి క్రీడలు దోహదం

- మాజీ శాసన మండలి సభ్యులు చెరుపల్లి సీతారాములు

నవతెలంగాణ-చిట్యాలటౌన్

క్రీడలు యువతలో మానసిక శారీరక ఉల్లాసానికి ఎంతగానో ఉపయోగపడతాయని మాజీ శాసన మండలి సభ్యులు చెరుపల్లి సీతారాములు అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా చిట్యాల మండల కేంద్రంలో ఆదివారం ఐద్వా, డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ సంఘాల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గ్రామీణ ప్రాంతంలోని యువతలో దాగిఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి క్రీడలు దోహదపడుతాయని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు ఆట, పాటలతో అన్ని రంగాల్లో ముందుండాలని కోరారు. క్రీడాకారులకు తగిన శిక్షణలు ఇచ్చి, బడ్జెట్ కేటాయింపుల్లో ప్రాధాన్యత పెంచాలని, అలా చేయకపోవడం వల్లనే ఒలింపిక్స్ వంటి క్రీడల్లో తగిన గుర్తింపు పొందలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ముగ్గుల పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యులు జిట్ట సరోజ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో చిట్యాల మాజీ సర్పంచ్ జిట్ట నగేష్, సీపీఐ(ఎం) మండల నాయకులు శీలా రాజయ్య, మేడి సుగుణమ్మ, వివిధ ప్రజా సంఘాల నాయకులు బొడ్డు బాబురావు, కొంపెల్లి శ్రీవేణి, రమేష్, జిట్ట సురేష్, బోడ శ్రీను, శ్రీకాంత్, కవిత, యాదగిరి, ఇందిరా, ప్రియదర్శిని తదితరులు పాల్గొన్నారు.

అర్బన్ కాలనీలో భోగి సంబరాలు

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్



నల్లగొండ పట్టణంలోని 11వ వార్డు అర్బన్ కాలనీలో భోగిమంటలు వేసుకుని సంబరాలు జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య మాట్లాడుతూ వ్యవసాయ పంటలు ఇంటికొచ్చి ఆనందంగా జరుపుకునే పండుగ సంక్రాంతి అని మూడు రోజుల పండుగలో మొదటి రోజు ఇంట్లో ఉన్న పాత వస్తువుల పై కోరికలను పెంచుకోకుండా భోగిమంటల్లో వేయడం ఆరోగ్యకరమైన విధానం అని అన్నారు. కాలనీ వాసులంతా ప్రతి పండుగను అందరూ కలిసి జరుపుకోవడం సంతోషించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు కంకణాల రఘునాథ్ రెడ్డి, మల్లెపల్లి శివ, జిల్లా సంతోష్, విద్యార్థులు వెర్సనగండ్ల సంజయ్, బుర్రి మోహన్, ఇరు గోటి లోకేష్, హర్ష, రాపోలు రాఘవ, ఇరుగోటి గౌతం, పందిరి జస్వంత్, మాయని చరణ్, తదితరులు పాల్గొన్నారు.

'రాజ్యాధికారంలో సరైన వాటా దక్కే వరకు పోరాడుతాం'

నవతెలంగాణ-మిర్యాలగూడ

మేమెంతో మాకంతా.. మీరెంతో మీకంతా.. అనే సామాజిక న్యాయాన్ని పాటిస్తూ సగానికి పైగా ఉన్న బీసీలకు గ్రామపంచాయతీ నుండి పార్లమెంటు స్థాయి వరకు సముచిత స్థానం కల్పించాలని బీసీ దళపతి డాక్టర్ పరికిపండ్ల అశోక్ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానికంగా బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాపోలు పరమేష్ అధ్యక్షతన జరిగిన బీసీ ఉద్యమాల రూపకర్త సాంబశివరావు రచించిన బీసీ మ్యానిఫెస్టో గ్రంధము 5వ ముద్రణ పుస్తక ఆవిష్కరణ నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ దళపతి డాక్టర్ పరికిపండ్ల అశోక్ మాట్లాడారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని కూటమి కేంద్రంలో వచ్చే ఎన్నికల్లో తాము అధికారంలోకి వస్తే దేశవ్యాప్తంగా కులగనన చేస్తామని హామీ ఇవ్వడం అభినందనీయమన్నారు. వెంటనే కులగననను చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వైద్యులు బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ జాడిరాజు,,బీసీ జెఎసి కన్వీనర్ మారం శ్రీనివాస్,బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా సైదులు ముదిరాజ్ పద్మశాలి సంఘం నియోజకవర్గ కన్వీనర్ పున్న రాములు, చేగొండి మురళి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

గడ్డివాము దగ్ధం



నవతెలంగాణ-తిరుమలగిరిసాగర్

ప్రమాదవశాత్తు గడ్డివాము దగ్ధమైన ఘటన మండ కేంద్రంలోని ఎసి కాలనీలో ఆదివారం చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. మండల కేంద్రానికి చెందిన మారేపల్లి పార్వతమ్మ తన పాడి పశువుల కోసం సుమారు 30 వేల విలువైన పశుగ్రాసం నిల్వ చేసుకున్నారు. ఆదివారం మధ్యాహ్నం సమయంలో గడ్డి వాములో ఆకస్మికంగా మంటలు చెలరేగాయి. ఈ విషయంను స్థానికులు ఫైర్ సిబ్బందికి తెలియచేయగా ఫైర్ సిబ్బంది చేరుకొని మంటలను ఆర్పారు. మంటలు ఆర్పే లోపు పశుగ్రాసం మొత్తం కాలి పోయింది. తన పశువులు ఆకలితో అలమటిస్తాయని, తిరిగి పశుగ్రాసం కొనడానికి తన వద్ద ఆర్థిక స్తోమత లేదని, తమను ప్రభుత్వం ఆదుకోవాలని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేశారు. మంటలు ఆర్పిన ఫైర్ సిబ్బంది నాగుల్ మీరా, కోటేశ్వరరావు, రామ్ రెడ్డి, హుస్సేన్ పాల్గొన్నారు.

మిర్యాలగూడలో పారిశ్రామిక కారిడార్

- హైదరాబాద్ టూ విజయవాడ వయా మిర్యాలగూడ కారిడార్
- ఆమోదంకు కేంద్ర మంత్రికి విజ్ఞప్తి

నవతెలంగాణ-మిర్యాలగూడ



హైదరాబాద్ -విజయవాడ వయా మిర్యాలగూడ నూతన పారిశ్రామిక కారిడార్ ఏర్పాటుకు ఆమోదం తెలపాలని కేంద్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం దేశ రాజధాని ఢిల్లీలో విజ్ఞప్తి చేశారు.హైదరాబాద్-నాగ్‌పూర్ పారిశ్రామిక కారిడార్‌కు కేంద్ర ప్రభుత్వం తుది అనుమతులు మంజూరు చేయాలని కోరారు. కేంద్రం తుది అనుమతులు మంజూరు చేస్తే రాష్ట్రానికి రూ.2,300 కోట్లు విడుదలవుతాయన్నారు. కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆయన కార్యాలయంలో శనివారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన పలు సమస్యలను ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అదేవిధంగా హైదరాబాద్-వరంగల్ పారిశ్రామిక కారిడార్‌లో ప్రాధాన్య అంశంగా ఫార్మా సిటీని గత ప్రభుత్వం ప్రతిపాదించిందని, దానిని ఉపసంహరించుకొని నూతన ప్రతిపాదనలు వంపేందుకు అనుమతించాలని కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి కోరారు. మిర్యాలగూడలో పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు చేసినందుకు ప్రభుత్వం అనుకూలంగా ఉండడంతో మరో మారు మిర్యాలగూడ పేరు దేశ రాజధానీలో వినిపించింది.

ప్రభుత్వ భూమిలో అక్రమంగా పలుగురాయి తవ్వకం

నవతెలంగాణ-నాంపల్లి



మండలంలోని ముష్టిపల్లి గ్రామంలో ప్రభుత్వ భూమిలో అక్రమంగా పలుగురాయితవ్వి రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులపై పోలీసులు కేసునమోదు చేశారు. పూర్తి వివరాల ప్రకారం ముష్టిపల్లి రెవెన్యూ పరిధిలోని 136 సర్వే నెంబర్‌లో 159 ఎకరాలు ప్రభుత్వ భూమి ఉండగా 50 ఎకరాల భూమిని ప్రభుత్వం కొంతమంది రైతులకు 30 సంవత్సరాల క్రితం పంపిణీ చేయగా, వ్యవసాయం చేయడానికి అణువుగా లేని ప్రభుత్వ భూమి మిగిలిన గుట్టల ప్రాంతం మిగిలి ఉన్నది. ముష్టిపల్లి గ్రామానికి చెందిన మేకల పరశురాములు అనే వ్యక్తి ఆంధ్ర ప్రాంతానికి చెందిన ఎర్రంశెట్టి శ్రీనివాస్ నాయుడు అనే వ్యాపారవేత్తతో కలిసి సుమారు గత 5 నెలలుగా ఈ ప్రభుత్వ భూమిలో అక్రమంగా గుట్టలను పెద్ద పెద్ద యంత్రాలతోత్రవ్వి విలువైన పలుగురాయిని అక్రమంగా రాత్రి వేళలో తరలిస్తున్నారని సమీప గ్రామపంచాయతీ రాజ్యాతండా గ్రామస్తుల ద్వారా ఫిర్యాదు అందుకున్న నాంపల్లి తహసీల్దార్ డి దేవాసింగ్ నాంపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశామని సబ్ ఇన్స్పెక్టర్ లచ్చిరెడ్డి తెలిపారు.

ఇంటింటా.. సంబరం

లోగిళ్లలో ముచ్చటగొలిపే ముగ్గులు
గాలిపటాలతో చిన్నారుల కేరింతలు
ఘనంగా భోగి వేడుకలు
నేడు సంక్రాంతి



నవతెలంగాణ-నల్లగొండటౌన్

సంక్రాంతి పండుగ ఇంటింటా సంబరాలను తీసుకొస్తుంది. తెలుగు సంప్రదాయాలకు అద్దంపట్టే సంక్రాంతి సంబరాలకు నిండుదనం తెస్తుంది. ఆదివారం జిల్లా ప్రజలు భోగి మంటలతో నిండైన సంక్రాంతికి స్వాగతం పలికారు. తెల్లవారుజామున పట్టణాలు, పల్లెల్లో భోగి మంటలు వేశారు. ఇళ్ల లోగిళు రంగురంగుల ముగ్గులతో ముచ్చటగొలిపాయి. సోమవారం ఇంటింటా సంక్రాంతి సంబరాలకు నల్లగొండ జిల్లా ప్రజలు సిద్ధమయ్యారు. పండుగ ఎన్నెన్నో సంప్రదాయాలతో ముడిపడి ఉంది. సంక్రాంతి సంబరాలను వివిధ రాష్ట్రాల్లోనూ ఆనందోత్సాహాల మధ్య జరుపుకుంటారు. ఈ రోజున పాలు, కొత్త బియ్యం, బెల్లంతో కొత్త కుండలో పొంగల్ చేసుకుంటారు. వ్యవసాయంలో సేవలందించినందుకు పశువులకు కృతజ్ఞతలు తెలుపుతారు. స్నేహితులు బంధువులతో ఆనందంగా గడుపుతారు.

భోగి వేడుకలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి..

దశాబ్దాలుగా దక్షిణ భారతదేశంలో తెలుగు ప్రజలు జరుపుకునే పండుగ సంక్రాంతి పండుగ అని నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి అన్నారు. పట్టణంలో ని వీటి కాలనీ తన నివాసం వద్ద సాంప్రదాయబద్ధంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి భోగి వేడుకలు ప్రారంభించి మాట్లాడారు. సూర్యాపేట నియోజకవర్గ, ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రేగట్టే మల్లికార్జున రెడ్డి, చీరా పంకజ్ యాదవ్ , కౌన్సిలర్లు అభిమన్యు శ్రీనివాస్, పూజిత శ్రీనివాస్, యామా దయాకర్ రావు, పట్టణ అధ్యక్షుడు భువనగిరి దేవేందర్, ప్రధాన కార్యదర్శి సందినేని జనార్ధన్ రావు, కనగల్ మండల అధ్యక్షుడు ఐతగోని యాదయ్య, నాయకులు రావుల శ్రీనివాస్ రెడ్డి, కంచనపల్లి రవీందర్ రావు, కౌకూరి వీరాచారి, యుగంధర్ రెడ్డి, వెంకన్న, పిన్నపురెడ్డి మధుసూదన్ రెడ్డి, కాచం శేఖర్, శ్యాం సుందర్ రావు , కిరణ్, దోర్నాల నాగార్జున రెడ్డి, నర్సింగ్ భట్ల నాగార్జున, యాదగిరి సహా మండల, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

అవనిపై రంగుల హరివిల్లు..

సంక్రాంతి వేళ ప్రతీ ఇంటి ముంగిట ముగ్గులు స్వాగతం పలుకుతాయి. రంగురంగుల ముగ్గులు హరివిల్లును తలపిస్తాయి. మహిళలు తెల్లవారు జామునే ఎంతో ఉత్సాహంగా గంటల కొద్దీ ముగ్గులు వేస్తారు. సంస్కృతీసంప్రదాయాలకు ప్రత్యేక స్థానం ఉన్న ముగ్గులు వేద కాలం నుంచి ఉన్నట్లు తెలు స్తోంది. వైదికంగా యజ్ఞయాగాదులలో ముగ్గులు వేయడం చూస్తుంటాం. ముగ్గులతో తీర్చి దిద్దిన ఇల్లు లక్ష్మి నివాసంగా శోభిల్లుతుంది. ధనుర్మాసం సంక్రాంతి పర్వదినాల సందర్భంగా మహిళలు నెల రోజుల పాటు ముగ్గులను వేస్తారు. లోగిళ్లను రంగురంగుల ముగ్గులతో అలంకరిస్తారు. ముగ్గులు వేయడంలో పోటీ పడుతుంటారు. వివిధ స్వచ్ఛంద సంస్థలు కూడా ముగ్గుల పోటీలు నిర్వహిస్తాయి. ఇళ్ల ఎదుట పేడ నీళ్లతో అలికి శుభ్రం చేసి సున్నపు పిండితో ముగ్గులు వేయడంతో కాలుష్యం, క్రిమి కీటకాలు దూరమవుతాయని చెబుతారు.

జిల్లా వ్యాప్తంగా భోగి సంబరాలు..

జిల్లా వ్యాప్తంగా భోగి సంబరాలు అంబరాన్నంటాయి. సంక్రాంతి సంబరాలకు జిల్లా ప్రజలు భోగి మంటలతో స్వాగతం పలికారు. జిల్లా కేంద్రంలోని వివిధ వార్డుల్లో ఆదివారం తెల్లవారుజామున ఇళ్లల్లో ఉన్న పాత వస్తువులను కుప్పలుగా పోసి భోగిమంటలు వేశారు. కొత్త ఆలోచనలతో కొత్తదనాన్ని కోరుకున్నారు. పాత అలవాట్లకు స్వస్తి పలికి మంచి ఆలోచనలతో కొత్తగా ముందడుగు వేయాలని భోగి మంటలు వేశారు.

ఖరీదైన ఆవుపేడ, రంగులు..

భూమాతకు అలంకరణతెచ్చే రంగురంగుల రంగవల్లులు ఖరీదయ్యాయి. ముగ్గులకు కావాల్సిన రంగుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. మార్కెట్లో సుద్ధ కలిపిన రంగులను కిలో రూ.250 వరకు విక్రయిస్తున్నారు. పట్టణాల్లో అవు పేడ కూడా దొరకక పోవడంతో నల్లగొండ మార్కెట్‌లో విక్రయం చేపట్టారు. 250 గ్రాముల ఆవుపేడ రూ.25 వరకు విక్రయించారు.

గంగిరెద్దుల విన్యాసాలు.. గాలిపటాల వయ్యారాలు..

సంక్రాంతి సంబరాల్లో మరో ఆకర్షణ ఆకాశంలో వయ్యారాలు వొలక బోసే గాలిపటాలది. సంక్రాంతి పూట యువతీయువకులు పంతంగులు ఎగురవేయడానికి ఆసక్తి చూపుతారు. వీరికి అనుగుణంగా జిల్లాలో పతంగుల అమ్మకాలు కూడా జోరుగా సాగుతున్నాయి. మార్కెట్లో 10 రూపాయల నుంచి 300 రూపాయల వరకు వివిధ సైజుల్లో దొరుకుతున్నాయి. ప్రధాని మోదీ చిత్ర పటంతో ఉన్న గాలి పటాలతోపాటు స్పైడర్‌మ్యాన్, టామ్ అండ్ జెర్రీ, వివిధ సినిమా హీరోయిన్ల ఫొటోలతో ముద్రించిన గాలి పటాల కొనుగోల్లు ఎక్కువ జరుగుతున్నాయి. బెలూన్ గాలి పటాలు కూడా ఈ సారి మార్కెట్లో లభిస్తున్నాయి. గాలిపటాలు ఎగురవేసే సమయంలో ప్రధానంగా విద్యుత్ స్థంభాలు, తీగలు చెట్లు ఉన్న చోట ఎగురవేయవద్దు. మైదాన ప్రాంతాల్లో ఎగురవేయడం మంచిది. మాంజాలు చేతిని గాయపరచకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

మార్కెట్ కమిటీలు రద్దు

- మిర్యాలగూడ, భువనగిరి కమిటీలకు ఉత్తర్వులు
- మిగిలిన మార్కెట్లకు త్వరలోనే జీవోల జారీ



నవతెలంగాణ-మిర్యాలగూడ

వ్యవసాయ మార్కెట్ కమిటీలను రద్దు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కమిటీలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఆయా పాలకవర్గాలు ఉన్న మార్కెట్ కమిటీలను వేర్వేరుగా ఉత్తర్వులు జారీ చేస్తూ రద్దు చేస్తున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని మిర్యాలగూడ, భువనగిరి మార్కెట్ కమిటీలను రద్దు చేస్తూ ఈనెల 12న ఉత్తర్వులు జారీ చేశారు. మిర్యాలగూడ మార్కెట్ కమిటీకి జీవో నెం.122ను. భువనగిరి మార్కెట్ కమిటీకి జీవో నెం.129 ను జారీ చేశారు. ఈమేరకు ఆ జీవో కాపీలను చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లకు అందచేసి వారి నుంచి రిసీవుడ్ కాపీలను తీసుకుంటున్నారు. మిర్యాలగూడ మార్కెట్ కమిటీకి ఆ శాఖ జేడీ మల్లేశంకు, భువనగిరి మార్కెట్‌కమిటీకి డీఎంఓ సబితకు ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించారు. కాగా భువనగిరి మార్కెట్ కమిటీకి డీఎంఓ సబిత ఇన్‌చార్జి బాధ్యతలు ఇప్పటికే చేపట్టారు.

ఉమ్మడి జిల్లాలో 21 మార్కెట్ కమిటీలు..

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 21 మార్కెట్ కమిటీలు ఉన్నాయి. నల్లగొండ జిల్లాలో పది, సూర్యాపేట జిల్లాలో ఆరు, యాదాద్రి భువనగిరి జిల్లాలో ఐదు మార్కెట్ కమిటీలు ఉన్నాయి. ఇందులో పది మార్కెట్ కమిటీలకు ప్రస్తుతం పాలకవర్గాలు లేవు. మిగిలిన పాలకవర్గాలు ఉన్న 11 మార్కెట్ కమిటీలకు రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. ఇందులో మిర్యాలగూడ, భువనగిరి మార్కెట్‌కమిటీలను రద్దు చేసినట్లు ఇప్పటికే జీవోలు జారీ అయ్యాయి. మిగిలిన మార్కెట్ కమిటీలను కూడా ఈ వారంలో ఉత్తర్వులు జారీ కానున్నాయి.

పాలకవర్గాలు ఉన్న మార్కెట్ కమిటీలు

ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 11 కమిటీలకు పాలకవర్గాలు ఉన్నాయి. ఇందులో మిర్యాలగూడ, నల్లగొండ, నిడమనూరు. హాలియా, నకిరేకల్, చిట్యాల, శాలిగౌరారం, హుజూర్‌నగర్, నేరేడుచర్ల, వలిగొండ, భువనగిరి ఉన్నాయి. పాలకవర్గాలు లేకుండా కోదాడ, సూర్యాపేట, తిరుమలగిరి, మోత్కూర్, ఆలేరు, చౌటుప్పల్, చండూరు, మాల్, దేవరకొండ, తుంగతుర్తి కమిటీలు ఉన్నాయి.

నల్లగొండ జిల్లాలోని మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్ కమిటీ (అవంతీపురం)ను రద్దు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 12న జీవో 122ను జారీ చేశారు. అట్టి జీవో కాపీలను మార్కెట్ అధికారులు సంబంధిత పాలకవర్గమైన చైర్మన్, వైస్ చైర్మన్‌తోపాటు డైరెక్టర్లకు అందచేసి వారి ద్వారా రిసీవుడ్ కాపీలను తీసుకుంటున్నారు. శనివారం, ఆదివారం అధికారులు డైరెక్టర్లకు నోటీసులను అందచేశారు. దీంతో మార్కెట్‌కమిటీ రద్దయినట్లు ప్రకటించారు.

తెలంగాణ రాష్ట్రంలోని మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్(అవంతీ పురం)కు గుర్తింపు ఉంది. అతిపెద్ద మార్కెట్‌తోపాటు ధాన్యం అధికంగా వచ్చే మార్కెట్‌గా పేరొందింది. రైస్ మిల్లులు అధికంగా ఉండడంతోపాటు కొనుగోలు అధికంగా చేయడంతో ఈ మార్కెట్‌కు అతి పెద్ద మార్కెట్‌గా పేరొచ్చింది. గతంలో పట్టణంలోని గాంధీనగర్ వద్ద ఉన్న మార్కెట్‌కు స్థలం సరిపోవడం లేదని రోశయ్య ప్రభుత్వంలో మండలంలోని అవంతీపురం వద్ద నిజాం షుగర్ ఫ్యాక్టరీ స్థలంలో విశాలంగా మార్కెట్‌ను నిర్మించారు. పైగా ధాన్యం ఆరబోసుకునేందుకు అనుకూలంగా ఉండడంతో పాటు వర్షాకాలంలో కూడా ధాన్యం తడవకుండా ఉండేందుకుగాను అవసరమైన షెడ్లను ఏర్పాటు చేశారు. అన్నిరకాల సౌకర్యాలను ఈ మార్కెట్ కలిగి ఉంది. గత పది సంవత్సరాలుగా బీఆర్ఎస్ ప్రభుత్వంలో మార్కెట్ కమిటీలను నియమించింది. తెలంగాణ వచ్చిన తరువాత నాలుగున్నర సంవత్సరాల కాలంపాటు మార్కెట్‌కమిటీలను నియమించలేదు. చివరి ఆరు నెలల కాలంలో మార్కెట్ చైర్మన్ ఎస్టీ రిజర్వ్ చేయగా మొట్టమొదటగా చిట్టిబాబునాయక్ బాధ్యతలు చేపట్టారు. రెండవసారి బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మరో ఆరు నెలలకాలంపాటు చిట్టిబాబునాయక్ బాధ్యతలు వ్యవహరించారు. దాని తరువాత చైర్మన్ పదవిని జనరల్ రిజర్వ్ చేయడంతో చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి రెండేండ్ల కాలంపాటు పనిచేశారు. ఆ తరువాత మరో సంవత్సరం కాలంపాటు అతన్నే కొనసాగించే విధంగా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన పదవీ కాలం పూర్తయిన తరువాత చైర్మన్ పదవి ఎస్సీ రిజర్వ్ కావడంతో సంవత్సరాలం కాలంపాటు భర్తీ చేయకుండా నిలిపివేశారు. చివరి దశలో దామరచర్ల మండలానికి చెందిన బైరం బుచ్చయ్య(సంపత్)ను చైర్మన్‌గా, కుందూరు వీరకోటిరెడ్డిని వైస్ చైర్మన్‌గా నియమించారు. ప్రస్తుతం వీరి కమిటీలను రద్దు చేస్తూ ప్రభుత్వ నిర్ణయం తీసుకుంది.

మహిళలకు కబడ్డీ, ముగ్గుల పోటీలు

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

మహిళలలో ఉన్న సృజనాత్మకతను వెలికితీయడం కోసమే ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుందని వ్యవసాయ కార్మిక సంఘం మహిళా కూలీల జిల్లా కన్వీనర్ దండంపల్లి సరోజ అన్నారు. శనివారం రాత్రి నల్లగొండ పట్టణంలోని 11వ వార్డు అర్బన్ కాలనీలో వ్యవసాయ మహిళా కూలీలకు కబడ్డీ, ముగ్గులు, ఆటపాట కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సరోజ మాట్లాడుతూ మహిళలు గతంలో పనిచేస్తున్న సందర్భంలో ఆటపాట లతో శ్రమను మరిచిపోయి ఆనందంగా ఉండేవారని అన్నారు. అంతరించిపోతున్న గ్రామీణ క్రీడలను ప్రోత్సహించడానికి ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు. వామపక్ష పార్టీల, వ్యవసాయ కార్మిక సంఘాల పోరాటాల ఫలితంగా ఏర్పడిన ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్నా బిజెపి కేంద్ర ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పట్టణ ప్రాంతాలకు విస్తరించి ,రోజుకూలి 600, సంవత్సరానికి 200 పని దినాలు కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. అనంతరం బద్దం చంద్రయ్య జ్ఞాపకార్థం నిర్వహించిన కబడ్డీ, ముగ్గుల పోటీలలో గెలిచిన వారికి బహుమతుల ప్రధానం చేసారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెం పల్లి సత్తయ్య, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నల్లగొండ పట్టణ ఉపాధ్యక్షులు పనస చంద్రయ్య, సహాయ కార్యదర్శి వడ్డే ధనమ్మ, 11వ వార్డు వ్యవసాయ మహిళా కూలీలు మొగిలిపాలేపు ఇందిరా, పొదిలి వెంకన్న, బోయపల్లి స్వాతి, కంకణాల విజయ, ఈర్ల సంధ్య, ఎర్ర అనిత, గుండె కవిత, బోయపల్లి యాదమ్మ, కల్లూరి లక్ష్మి, దండంపల్లి రేణుక, ఝాన్సీ, లింగమ్మ,గీత కలమ్మ, పాంచమ్మ తదితరులు పాల్గొన్నారు.

యువత స్వశక్తితో ఆర్థికంగా ఎదగాలి

నవతెలంగాణ-నకిరేకల్



యువత స్వశక్తితో ఆర్థికంగా ఎదగాలని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. ఆదివారం నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 4 వ వార్డ్ కు చెందిన నూతనంగా ఏర్పాటు చేసిన కిరాణం జనరల్ స్టోర్ ను ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో టీపీసీసీ మేనిఫెస్టో కమిటీ మెంబర్ చాముల శ్రీనివాస్, కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఏసురత్నం మృతి బాధాకరం



- డీసీసీ ప్రధాన కార్యదర్శి జితేందర్ రెడ్డి

నవతెలంగాణ-పాలకవీడు

పాలకీడు మండల కేంద్రానికి చెందిన మీసాల ఏసురత్నం హఠాన్మరణం బాధాకరమని, సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి బైరెడ్డి జితేందర్ రెడ్డి, స్థానిక ఎంపీటీసీ మీసాల ఉపేందర్ లు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుని నివాసంలో జరిగిన జ్ఞాపకార్థ కూడిక లో పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. వారి కుటుంబానికి 20వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని జితేందర్ రెడ్డి అందించారు. ఆ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మామిడిసురేష్, మీసాల రాజశేఖర్, బుర్రి వెంకయ్య, మీసాల విజయ్, రవి, సైదులు, సంతోష్, సామెలు, తదితరులు పాల్గొన్నారు.

వాటర్ ప్లాంట్ ప్రారంభం

నవతెలంగాణ-అర్వపల్లి



మండల పరిధిలోని రామన్నగూడ గ్రామపంచాయతీ పరిధిలో గల కొత్తగూడెం గ్రామంలో ఆదివారం మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ సొంత ఖర్చుల కింద రెండు లక్షల వ్యయంతో నిర్మాణం జరిగిన వాటర్ ప్లాంటు ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మీ నర్సయ్య యాదవ్, జడ్పీటీసి దావుల వీర ప్రసాద్ యాదవ్ చేతుల మీదుగా ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు గుండగాని సోమేశ్ గౌడ్ గ్రామశాఖ అధ్యక్షుడు లింగంపల్లి రవీందర్, ఉపసర్పంచ్ వాకా సుధాకర్, ఆకుల వెంకటనర్సు, గంట రాజు, రావుల వేణు,పెట్టి మురళి, రామసాని శ్రీనివాస్, వాకా సైదులు, మేడిపల్లి నర్సయ్య, లింగంపల్లి రాములు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

సంస్కృతి, సంప్రదాయాలుకు ప్రతీక సంక్రాంతి

- ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి



సూర్యాపేట రూరల్..

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

సంస్కృతి, సంప్రదాయాలుకు ప్రతీక సంక్రాంతి ముగ్గులు అని తెలంగాణ ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి అన్నారు. సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు రాయినిగూడెం గ్రామంలో సిపిఎం పార్టీ ప్రజా సంఘాలు, ఐద్వా తెలుగు సంస్కృతి సంప్రదాయాలుకు చిహ్నం సంక్రాంతి ముగ్గులు అని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి అన్నారు. సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి,రాయుని గూడెం గ్రామంలో సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీలను పరిశీలించి,అనంతరం ముగ్గుల పోటీలలో పాల్గొన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట త్రీ టౌన్ కార్యదర్శి మేకరబొయిన శేఖర్, సూర్యాపేట జిల్లా ఐద్వా కార్యదర్శి మేకరబొయిన సైదమ్మ, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు కొప్పుల రజిత, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు, మందడి రామ్ రెడ్డి, నారాయణ వీరారెడ్డి, శాఖా కార్యదర్శులు కామాల లింగయ్య, మానిక ఎల్లయ్య, నల్ల మేకల అంజయ్య, సీనియర్ నాయకులు గుర్ర వెంకటరెడ్డి, నామ సైదులు, శాఖ సభ్యులు కామల్ల సునీత నామ గంగమ్మ చింతమల్ల వినోద, రమణ, సందీప్, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

మునగాల:

సంక్రాంతి పర్వదినం సందర్భంగా మం డలంలో కలకోవ గ్రామంలో మహిళ సంఘం, డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ ఆధ్వ ర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల ను ఆదివారం సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మల్లు లక్ష్మీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ కలకోవ గ్రామంలో ప్రతి ఏటా ము గ్గుల పోటీలు నిర్వహించటం అభినంద నీయమన్నారు. సంక్రాంతి పండుగ తో పాటు దసరా బతుకమ్మ ఉత్సవాలకు ముగ్గుల పోటీలను నిర్వహించటం గ్రా మం లో ఆనవాయితీగా వస్తుందన్నా రు. గ్రామంలో 750మంది మహిళలు ఎంతో ఉత్సాహంగా ముగ్గుల పోటీల లో పాల్గొని తెలుగు సంస్కృతి ఉట్టి పడే విధంగా పండుగకు మంచి వన్నె తెచ్చా రని కొనియాడారు.అధిక సంఖ్యలో ముగ్గుల పోటీలో పాల్గొని జయప్రదం చేసిన మహిళలకు రాష్ట్ర మహిళ సం ఘం తరపున అభినందనలు తెలిపా రు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్య దర్శి వర్గ సభ్యులు బుర్రి శ్రీరాములు, మండల కార్యదర్శి చంద చంద్రయ్య, మండల కమిటీ సభ్యులు అనంతు గు రవయ్య, షేక్ సైదా, మండవ వెంకటాద్రి,కుంభజడ వెంకటకోటమ్మ, కొంపెల్లి లింగయ్య, సురభి వెంకటనారాయణ, పాతకొట్ల లింగయ్య, మండవ వెంకట రావమ్మ, సురభి రేణుక, కందిబండ ర మాదేవి, మండవ పార్వతమ్మ, బెల్లం కొండ మహేష్, శ్రవణం సతీష్, శంకర్, మండవ లింగయ్య, పాల్గొన్నారు.



మునగాలలో..

భోగి సందడి.. ముగ్గుల పందిరిగా మారిన వీధులు

- శ్రీ గోదాదేవి శ్రీనివాస కల్యాణంలో పాల్గొన్న మాజిమంత్రులు జగదీష్ రెడ్డి, దామోదర్ రెడ్డి, యంపీ బడుగుల, కిటకిటలాడిన దేవాలయాలు

నవతెలంగాణ-సూర్యాపేట



సంక్రాంతి సంబరాలు జిల్లాలో అంబరాన్నంటాయి. ఆదివారం తెల్లవారుజామున భోగిమంటలతో సందడి మొదలైంది. నారదాస్ కీర్తనతో వేకువ జామున మేల్కొన్న మహిళలు ఇంటి ముంగిట అందమైన రంగవల్లులతో ముగ్గులు వేశారు. ప్రధానంగా ముగ్గులు మధ్యన గొబ్బెమ్మలను ఉంచి వాటిలో రేగి పండ్లు పెట్టి వాటిల్లో వివిధ రకాల పువ్వులు, పండ్లను వేసి ముగ్గులకు వన్నె తెచ్చారు. ప్రధానంగా వేకువజామున డూడూ బసవన్నల విన్యాసాలు, గొబ్బెమ్మలు, భోగిపండ్లు, బొమ్మల కొలువులు, పిండి వంటల ఘుమఘుమలు, యువత, పిల్లల కేరింతల మధ్య న రెపరెపలాడిన గాలిపటాలు తదితర కార్యక్రమాలతో ఆచారాలతో జిల్లాలోని పలు ప్రాంతాలలో సంక్రాంతి సంబరాలు జోరందుకున్నాయి. ఈ క్రమంలో ఏ వీధిలో ఎటువైపు చూసినా కూడా వీధులన్నీ రకరకాల ముగ్గులతో అలంకరణలతో ముగ్గుల పందిరిగా దర్శనమిచ్చాయి. అదేవిధంగా బంధువుల రాకతో పలు ఇండ్లు సందడిగా మారాయి. ఏ వీధిలో చూసినా బంధువులు, కుటుంబ సభ్యుల కేరింతలతో సంక్రాంతి సంబరాలు కనిపించాయి. ఈ క్రమంలో పలు ప్రాంతాలలో, వీధులలో, ఇండ్లలో నిల్వ ఉన్న, పనికిరాని వస్తువులను వీధిలోకి తీసుకొచ్చి వాటిని భోగి మంటలో రగిల్చారు. అదేవిధంగా మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్ దంపతులు, పలువురు తమ తమ వార్డుల్లో భోగి కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించారు. తమ వార్డులో ఏర్పాటుచేసిన భోగిమంటల కార్యక్రమాన్ని ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి చేతులమీదుగా ప్రాంభింపజెయించారు. అదేవిధంగా పట్టణంలోని తాళ్ళగడ్డలో కాంగ్రెస్ నాయకులు కక్కిరెని శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భోగిమంటలు కార్యక్రమానికి ఏఐసీసీ నాయకులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కొప్పుల వేణారెడ్డి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు యండి అంజద్ అలిలు హాజరై భోగి మంటలు ప్రారంభించి మాట్లాడారు. కాగా మిని ట్యాంకుబండ్‌తో పాటు పలు ప్రాంతాల్లో, ఇంటి డాబాలపైన, విధుల్లో యువత, మహిళలలు, చిన్నారులు పతంగులను ఎగరవేశారు. అదేవిధంగా పట్టణంలో పలు ప్రాంతాల్లో డూడూ బసవన్నల తో నిర్వహించిన పాట, ఆట ప్రజలను అలరించింది. ఈ సందర్భంగా భోగి మంటల వద్ద మహిళలతో పాటు యువత డీజే పాటలు చప్పుళ్ల మధ్య వేసిన నృత్యాలు అలరించాయి. అదేవిధంగా పట్టణంలోని దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఇది గాక గాలిపటాల షాపులన్నీ యువతతో నిండిపోయాయి. ప్రధానంగా వీధులలో గాలిపటాలు ఎగరేసేందుకు పెద్దలతో పాటు పిల్లలు కూడా పోటీ పడ్డారు. వీధులన్నీ కూడా ముగ్గులతో ముత్యాల పందిరిలుగా మారాయి.ఈ క్రమంలో స్థానిక శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో జరిగిన శ్రీ గోదాదేవి శ్రీనివాస కల్యాణంలో ఎమ్మెల్యే గుంట కండ్ల జగదీశ్ రెడ్డి ఆయన సతీమణి సునీత దంపతులు,రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ దంపతులు, మాజీమంత్రి దామోదర్ రెడ్డి,మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ, జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఇమ్మడి సోమనర్సయ్య, కాంగ్రెస్ నాయకులు వేనారెడ్డి, పోతు బాస్కర్ తదితరులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ క్రమంలో జగదీష్ రెడ్డి, సునీత దంపతులు కళ్యాణ మహోత్సవానికి పట్టు బట్టలు, తలంబ్రాలు సంప్రదాయబద్ధంగా ఇంటి నుండి తలపై పెట్టుకొని దేవాలయం వరకు తీసుకొచ్చి స్వామివారికి సమర్పించారు. గోదాశ్రీనివాస కళ్యాణోత్సవం జరిపించారు. ఆభరణాలు పుష్పమాలతో విశేషంగాలంకరించి గోదాదేవి శ్రీశ్రీనివాస స్వామి వారికి రంగనాలు కట్టి వేదమంత్రాలతో శాస్త్రవేత్తంగా కళ్యాణం నిర్వహించారు. కళ్యాణ అనంతరం అర్చకులు శ్రీ గోదాదేవి రచించిన అది పాశురాలను పాటిస్తూ వారనమాయిరం కదులు నిర్వహించారు. చివరగా నివేదన మంగళహారతితో కళ్యాణ వేడుక ముగిసింది.ఈ సందర్భంగా జగదీశ్ రెడ్డి,దామోదర్ రెడ్డి లు మాట్లాడుతూ సంక్రాంతి పండగ అందరి జీవితాలలో సుఖ సంతోషాలను నింపాలని ఆకాంక్షించారు. అదేవిధంగా ఈ సంవత్సరం ప్రత్యేకంగా రైతులకు మేలు జరగాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా దేవాలయంలో శ్రీ కళాంజలి నృత్యం , పేరిణి నిలయం బృందం తదితరులు చేసిన దాండియా నృత్యం అలరించింది.



సాంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక కైట్ ఫెస్టివల్

- విద్యాధికారి సలీం షరీఫ్

నవతెలంగాణ-కోదాడరూరల్

సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక గా కైట్ ఫెస్టివల్ నిలిచిందని విద్యాధికారి సలీం షరీఫ్ అన్నారు. ఆదివారం బైపాస్ ప్లే గ్రౌండ్లో వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కైట్ ఫెస్టివల్ ను ప్రారంభించి అనంతరం మాట్లాడారు.... కోదాడ ప్రాంతంలో కైట్ ఫెస్టివల్ నిర్వహించడం ఇదే ప్రథమమని, ఈ ఫెస్టివల్ కు పతంగులు ఎగురవేయ్యడానికి వంద మంది యువకులు రావడం, ప్రతి ఒక్కరికి కన్సోలేషన్ ప్రైస్ ఇవ్వడం అభినందనీయమన్నారు. సామాజిక సేవలో ముందుండే వాసవి యూత్ క్లబ్ ఈ ఫెస్టివల్ నిర్వహించడం పట్టణానికి కొత్త శోభను తెచ్చిందన్నారు. కైట్ ఫెస్టివల్ కు న్యాయ నిర్ణేతలుగా విశ్వజ్ఞాచారి, ఏడుకొండలు, ఉపేందర్, ప్రభాకర్లు వ్యవహరించారు .అనంతరం విజేతలకు బహుమతి ప్రధానం నిర్వహించటంతో పాటు పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి స్థానిక పిపిఆర్ మాల్ వారు అందజేసిన గిఫ్ట్ ఓచర్లను అందజేశారు .ఈ కార్యక్రమంలో వాసవి యూత్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు ఇమ్మడి అనంత చక్రవర్తి, డాక్టర్ వంగవీటి భరత్ చంద్ర, వాసవి క్లబ్ బాధ్యులు పబ్బా గీత, గరిన శ్రీనివాసరావు ,చల్లా లక్ష్మీనరసయ్య, జెగిని ప్రసాద్ ,అధ్యక్షులు ఇమ్మడి రమేష్, చారు గుండ్ల రాజశేఖర్, రాయపూడి వెంకటనారాయణ, పందిరి సత్యనారాయణ, బెలిదే భరత్ తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతితో సందడిగా మారిన పల్లెలు

నవతెలంగాణ-తుంగతుర్తి

తెలుగువారి పెద్ద పండుగ సంక్రాంతి పండుగలో మొదటి రోజైన భోగిని మండల కేంద్రంతో పాటు, మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రతి గ్రామంలో మహిళలు యువకులు వృద్ధులు దూరప్రాంతాల నుంచి తమ తమ సొంత ఊళ్ళకు తరలివచ్చి మిత్రులు,కుటుంబసభ్యులతో కలిసి భోగి మంటలు వేసుకుంటూ ఒకరికొకరు అభినందనలు తెలుపుకున్నారు.మహిళలు సైతం వేకువ జామునే లేచి తలంటి స్నానాలు ఆచరించి తమ తమ ఇళ్ళ ముందు రంగురంగుల ముగ్గులు వేసి సంతోషాలను వ్యక్తం చేశారు.అంతేకాక పండుగను పురస్కరించుకొని పిండి వంటల ఘుమఘుమలు,పసందైన ఆహారంతో బంధువులు,కుటుంబసభ్యుల సందడితో పల్లెలు శోభిల్లాయి. కుల, మతాలకు అతీతంగా రైతులు, వ్యవసాయ కూలీలు జరుపుకునే పండుగ కావడంతో సంక్రాంతి పర్వదినాన్ని అన్ని వర్గాల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఉద్యోగ, వ్యాపారాల నిమిత్తం వివిధ ప్రాంతాల్లో నివాసం ఉంటున్న వారితో పాటు బంధువుల రాకతో గ్రామాల్లో సందడి వాతావరణం నెలకుంది. పల్లెల్లో ముగ్గుల పోటీలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు, నాటకాలు, యువకులు క్రికెట్‌పోటీలు ఆయా గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో నీర్వహించారు.మహిళలు తమ ఇళ్ల ముందు ఒకరికొకరు పోటీ పడి భోగి ముగ్గులతో తీర్చిదిద్దారు. ఆ ముగ్గులను గొబ్బెమ్మలతో అలంకరించారు. చిన్నా పెద్దా తేడా లేకుండా గాలి పటాలను ఎగుర వేసి ఆనందం వ్యక్తం చేశారు.

సంక్రాంతి పండుగ ఎంతో విశిష్టమైనది

- కాంగ్రెస్ జిల్లా మహిళాఅధ్యక్షురాలు తిరుమలప్రగడ అనురాధ కిషన్ రావు

నవతెలంగాణ-తుంగతుర్తి

ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారందరికీ సంక్రాంతి పండుగ ఎంతో ప్రత్యేకమైనదని,పండుగ సందర్భంగా లోగిళ్లను అందంగా ముస్తాబు చేయడంలో తెలుగింటి ఆడపడుచులది అందవేసిన చేయని,మన సాంస్కృతి సాంప్రదాయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు తిరుమలప్రగడ అనురాధ కిషన్ రావు అన్నారు.ఆదివారం తుంగతుర్తి మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై బహుమతులు ప్రధానం చేసి మాట్లాడారు.ఈ మేరకు మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని,వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకే ముగ్గుల పోటీలని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళా పక్షపాతి అని మహిళల పేరు మీద ఎన్నో పథకాలు రూపొందించి అమలు చేస్తున్నారన్నారు.మహిళలకు ఆర్థిక స్వావలంబన కలిగిస్తే కుటుంబాలు బాగుంటాయన్న దూరదృష్టితో ఆలోచించి వారికి అండగా నిలుస్తున్నారన్నారు. సంక్రాంతి పండుగ అంటేనే పల్లె పండుగ అని,ఎంత దూరమెల్లిన, ఎంత ఎత్తుకు ఎదిగినా... సొంతూరికి తెప్పించే పండుగ సంక్రాంతి అన్నారు.కొత్త ధాన్యాలతో,కొత్త అల్లుళ్లతో ఆహ్లాదకరంగా జరుపుకునే పల్లెటూరు పండుగ సంక్రాంతి అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కిషన్ రావు,మేకర్స్ ఆఫ్ మిల్క్ షేక్స్ అధినేత తిరుమలప్రగడ రాహుల్,సీనియర్ నాయకులు ఓరుగంటి సత్యనారాయణ, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గంగరాజు,పట్టణ అధ్యక్షులు రాంబాబు కాలనీ ప్రజలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి

- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చల్లా తేజ



నవతెలంగాణ-నూతనకల్

తెలంగాణ రాష్ట్రంలో సంక్రాంతి పండుగ సాంస్కృతి సాంప్రదాయాలకు ముగ్గుల పోటీలు ప్రతికలు అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చల్లా తేజ అన్నారు. శనివారం మండల పరిధిలోని మాచనాపల్లి లో నిర్వహించిన ముగ్గుల పోటీలలో గెలుపొందిన వారికి తన సొంత ఖర్చులతో బహుమతులను అందజేశారు . గ్రామ యువకులకు క్రికెట్ కిట్లులను అందజేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామీణ క్రీడల్లో సోదర భావంతో పాటు శారీరక పెంపొందిస్తాయని అన్నారు.. భవిష్యత్తులో యువతకు ఎలాంటి ఆపద కలిగిన నేనున్నానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పసుల అశోక్ యాదవ్,సోషల్ మీడియా కోఆర్డినేటర్ బొల్క సైదులు యాదవ్,ఇరుగు కిరణ్, కొంగల నరేష్ యాదవ్,సురిగి రామచంద్రు,వీరబోయిన వెంకన్న,మస్కాపురం లింగయ్య,బోర లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

కబడ్డీ పోటీల్లో అమరారం జట్టుకు ప్రథమ బహుమతి

నవతెలంగాణ-నేరేడుచర్ల

క్రీడలు మానసిక ఉల్లాసానికి తోడ్పడతాయని ఎస్సై పి పరమేష్ జడ్పీటిసి రాపోలు నరసయ్య అన్నారు. మండలంలోని దిర్శించర్ల గ్రామంలో ఈనెల 12 13 14 తేదీలలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రో కబడ్డీ పోటీలు ఆదివారం ముగిశాయి. ఈ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతి ప్రధానోత్సవం చేశారు. ప్రథమ బహుమతిని అమరారం జట్టు 15 016 మరియు షీల్డ్ గెలుచుకోగా ద్వితీయ బహుమతిని బేతవోలు జట్టు12 016, తృతీయ బహుమతి పోనుగోడు జట్టు 10016/ లు గెలుచుకున్నాయి. చతుర్ధ బహుమతిని రామ నరసయ్య క్లబ్ దాసారం 8016/షీల్డ్, పంచమ బహుమతిని స్థానిక అంబేద్కర్ యూత్ 6016/మరియు షీల్డ్ గెలుపొందాయి. బెస్ట్ రైడర్ గా సిహెచ్ వీరబాబు పొనుగోడు ఎంపికగా, బెస్ట్ డిపెండెర్ గా పవన్ అంబేద్కర్ యూత్ ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో దాతలు ప్రార్థన పోయిన నాగరాజు బుర్రి పెద్ద సైదులు వాసి కర్ల చంద్రశేఖర్ నాగరాజు పసుల వెంకయ్య పాతకోటి మధు సృజన పడిగపాటి సైదిరెడ్డి మరియు క్రీడాకారులు గ్రామస్తులు పాల్గొన్నారు.





క్రీడలు యువతకు ఐక్యతను శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

నవతెలంగాణ-నూతనకల్

గ్రామీణ క్రీడలు యువత ఐక్యతను శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయని సీపీఐ(ఎం) కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామంలో ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామీణ క్రీడలను ప్రారంభించి మాట్లాడుతూ ఈ గ్రామ యువత రాష్ట్రానికే స్ఫూర్తిదాయకమని నేటి యువత పండుగ సందర్భంగా మద్యం సేవిస్తూ దావతులతో మునిగిపోయే ఈ రోజుల్లో కూడా కమ్యూనిస్టుల కంచుకోట అయిన ఈ గ్రామంలో నేటికీ చైతన్యంతో ఎటువంటి చెడు అలవాట్లకు పడుకుంటా సన్మార్గంలో విద్య, ఉద్యోగాలపై ఆసక్తి పై కనపరుస్తూ అన్ని రంగాలలో రాణిస్తున్నారని అన్నారు. ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై ప్రశ్నించే గొంతుక కమ్యూనిస్టులు చేస్తే ఉద్యమంలో కూడా పాల్గొనడం అభినందనీయమని అన్నారు..దేశంలో క్రీడా రంగానికి తక్కువ నిధులను కేటాయిస్తూ నిర్లక్ష్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.క్రీడలు మతసామరస్యానికి పాటుపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కే యాదగిరి రావు,సిపిఎం మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి,ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర నాయకులు బత్తుల సుధాకర్,ట్రాఫిక్ సిఐ అంజపెల్లి నాగమల్లు, గ్రామ ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ నాయకులు క్రీడాకారులు పాల్గొన్నారు. క్రీడలకు ముందు గ్రామ పురవీధుల్లో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జండా ఆవిష్కరణ పులుసు శ్రావణ్ కుమార్ డివైఎఫ్ఐ జెండా ఆవిష్కరణ పంతం వెంకన్నలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సంస్కృతి, సంప్రదాయాలకు సంక్రాంతి ముగ్గులు నిలయం

- వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు

నవతెలంగాణ-మోతే



తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలకు చిహ్నం సంక్రాంతి ముగ్గులు అని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు అన్నారు. ఆదివారంమండల పరిధిలోని రాఘవాపురం గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగాభగత్ సింగ్ యువజన సంఘం ఆధ్వర్యంలోముగ్గుల పోటీలను నిర్వహించారు. సందర్భంగా ఆయనముఖ్య అతిథిగా హాజరైగా మాట్లాడుతూ మహిళల్లో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ముగ్గుల పోటీలు దోహద పడతాయనిఅన్నారు. మన సంస్కృతి సాంప్రదాయాలను గౌరవించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. క్రీడలుమానసిక ఉల్లాసానికి శారీర దారిధ్యానికి దోహద పడతాయని అన్నారు. ముగ్గుల పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలలో గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలోభగత్ సింగ్ యువజన సంఘంఅధ్యక్షులుబూడిద లింగయ్య,ప్రధాన కార్యదర్శి కిన్నెర పోతయ్య, యూత్ సభ్యులు కొమ్ము క్రాంతి కుమార్, బూడిద సైదులు, భయ్యా సైదులు, పాలకూరి సంతోష్, ఒగ్గు సైదులు, మేకల శ్రీహరి,బూడిద అమిత్ మహిళలు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఎంఆర్పీఎస్ మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-చివ్వేంల

మండలపరిధిలోని ఉంద్రు గొండ గ్రామంలో ఆదివారం తెలంగాణ ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ ఆదేశాల మేరకు చివ్వేంల మండల ప్రధాన కార్యదర్శిగా పల్లేటి వెంకన్న మాదిగను నియమిస్తున్నట్టు నియామక పత్రం అందజేసిన సూర్యాపేట నియోజకవర్గం ఇన్చార్జి పల్లేటి లక్ష్మణ్ మాదిగ. అనంతరం ఉంద్రుగొండ గ్రామ శాఖ అధ్యక్షులుగా పల్లేటి సుధీర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మేడి పాపయ్య నాయకత్వాన్ని బలపరుస్తూ ఏకగ్రీవ తీర్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కనుక జానయ్య మాదిగ, మామిడి ఎల్లయ్య ,పల్లేటి సైదులు, కాంపాటి కార్తీక్, పల్లెటి హుస్సేన్, ప్రణయ్, కాంపాటి గోవర్ధన్, పత్తేపురం మహేష్, చిలుముల వినయ్, విజయ్, ఇరుగు మురళి, నవీన్, పల్లేటి అజయ్, రాకేష్, కృపానంద్, ఫతేపురం ఉప్పలయ్య పాల్గొన్నారు.

ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు

నవతెలంగాణ-నూతనకల్

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మండల పరిధిలోని మాచినపల్లి గ్రామంలో ముగ్గుల పోటీని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా యువతులు మహిళలందరూ ఉత్సాహంగా ముగ్గుల పోటీలలో పాల్గొని రంగురంగులతో ముగ్గులను వేసి అలరింప చేశారు. ముగ్గుల పోటీలో గెలుపొందిన వారికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చల్లా తేజ బహుమతులను అందజేశారు. గ్రామంలోని యువతకు క్రికెట్ కిట్లు ఉచితంగా పంపిణీ చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామీణ క్రీడలు సోదర భావం శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయని అన్నారు. భవిష్యత్తులో యువతకు ఎలాంటి ఆపద కలిగిన నేనున్నానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పసుల అశోక్ యాదవ్,సోషల్ మీడియా కోఆర్డినేటర్ బొల్క సైదులు యాదవ్,ఇరుగు కిరణ్, కొంగల నరేష్ యాదవ్,సురిగి రామచంద్రు,వీరబోయిన వెంకన్న,మస్కాపురం లింగయ్య,బోర లింగయ్య పాల్గొన్నారు.

ఆనందోత్సవాల నడుమ పండుగను జరుపుకోవాలి

- రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఇమ్మడి సోమ నరసయ్య

నవతెలంగాణ-సూర్యాపేట

సంక్రాంతి పండగ ప్రజలందరిలో ఆనందాలు, శుభాలు నింపడం తో భూదేవి ఆశీస్సులతో రైతుల గుమ్మిల్లో నిండైన ధాన్యపు సిరులతో కళకళలాడాలని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఇమ్మడి సోమ నరసయ్య అన్నారు. మూడు రోజుల పాటు జరిగే సంక్రాంతి పండుగ ను జిల్లా ప్రజలు రైతులు, ఆనందోత్సవాలతో , ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు. ఈ సంక్రాంతి పండుగ ప్రజలందరి జీవితాల్లో నూతన వెలుగులతో పాటు రైతుల ఇంట పాడి పంట సమృద్ధిగా ఉండాలని ఆ దేవుని వేడుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు,రైతులకు,రైస్ మిల్లర్స్ కు భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపారు.

ముగ్గుల పోటీల బహుమతుల ప్రదానం

నవతెలంగాణ-చిలుకూరు

ముగ్గుల పోటీలు అంటేనే సంక్రాంతి కోదారు వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఖుషి నగర్ లో నిర్వహించిన ముగ్గుల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంక్రాంతి పండుగకు సంక్రాంతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు అనంతరం మొదట బహుమతి నూక తోటి విజయకు మిక్సర్ గ్రైండర్ రెండో బహుమతి తాళ్లపల్లి సంధ్య కు టేబుల్ ఫ్యాన్ మూడో బహుమతి కొండా రజిని ప్రెజర్ కుక్కర్ నాలుగో బహుమతి అమ్మ రోజు స్వాతి గ్యాస్ స్టవ్ ఐదో బహుమతి బాల బోయిన లక్ష్మికి కుక్కు వేర్ సెట్ మరో ఐదు మందికి కన్సోలేషన్ బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఎడవెల్లి పుల్లారావు గ్రామ శాఖ అధ్యక్షులు ఎస్. కె సొంధుమియా కొండలు మంత్రి ప్రగడ లక్ష్మణ అనురాధ తదితరులు పాల్గొన్నారు

సిమెంటు, బెంచీలు బహుకరణ

నవతెలంగాణ-మునగాల

వాసవి క్లబ్ కోదాడ వారి ఆధ్వర్యంలో ఆదివారం ముకుందా పురం గ్రామంలో 15వేల విలువ చేసే 4 సిమెంట్ బెంచీ లను ఏర్పాటు చేశారు.గ్రామ ప్రజలు ప్రయాణీకుల సౌకర్యార్థం కోసం ఈ బల్లాలను అందించామని దాతలు తె లిపారు.వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో పలు స్వచ్ఛంద సమాజ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సిమెంటు బల్లాలు బహుకరించిన దాతలను కాం గ్రెస్ పార్టీ నాయకులు పందిరి నాగిరెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ 2023 కార్యవర్గ సభ్యులు, ప్రస్తుత జోన్ చైర్మన్ ఇమ్మడి సతీష్ బాబు, క్లబ్ గౌరవ సలహాదారులు శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ నాయకు లు పందిరి నాగిరెడ్డి,గ్రామ వార్డు సభ్యులు సైదులు, శ్రీపాల్ రెడ్డి, రాంపంగు సైదులు పాల్గొన్నారు.

ఘనంగా భోగి వేడుకలు



నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలో ఆదివారం భోగి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహిళలు, యువతులు ఉదయాన్నే ఇంటి ముందు రకరకాల రంగులతో అందమైన ముగ్గులు అలంకరించారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో మార్నింగ్ వాక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భోగి మంటలు వెలిగించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ బత్తుల శ్రీశైలం, వెల్మారి జంగయ్య, తాడూరి పరమేశ్, ఉడుగు రమేశ్‌గౌడ్, చింతల ప్రభాకర్‌రెడ్డి, కాసుల వెంకటేశ్, చింతల తిరుమల్‌రెడ్డి, ఉష్కాగుల వెంకటేశ్‌గౌడ్, పొట్ట ప్రవీణ్, జటంగి రాజు, రవి, బొంగు రమేశ్, జక్కర్తి శేఖర్, నాగేశ్, టంగుటూరి బ్రహ్మయ్య, బత్తుల శంకర్, ఉష్కాగుల శ్రీశైలం, బత్తుల సారథి, వికాస్‌గౌడ్, దాచేపల్లి రాధాకృష్ణ పాల్గొన్నారు.

డీవైఎఫ్ఐ అధ్వర్యంలో క్రీడా పోటీలు



నవతెలంగాణ-ఆలేరుటౌను

సంక్రాంతి క్రీడా సంబరాల్లో భాగంగా ఆలేరు మండలం తూర్పు గూడెం గ్రామంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో, వాలీబాల్ , కబడ్డీ క్రిడా పోటిలను మాజీ సర్పంచ్ దూపటి వెంకటేష్ ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి శారీరక దృఢత్వానికి తోడ్పాటు అందిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ సభ్యులు సుధగాని సురేష్, ధూపటి సంపత్, చంద్రగిరి మహేష్, బండి సాయి, తండ యశ్వంత్ ,కసాబుపవన్ , ధూపటి యశ్వంత్ ,మర్క నితిన్ ,బండి శివ ,కాల జశ్వంత్ ,దూడల అరవింద్ ,సుధగాని శివ, పన్నీరు విజయ్, కసాబు అఖిల్ ,దూపటి ముఖేష్ ,కొత్త రాకేష్, దూపటి మనీష్, తండ సాయి, చామల అభినయ్, గజరాజులు సాయిచరణ్, లగ్గాని అభినయ్, అన్నపురెడ్డి ప్రణీత్ పాల్గొన్నారు.

క్రీడలు మానసికోల్లాసానికి దోహదం

- డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

మహిళల్లోని విజ్ఞానాన్ని వెలికి తీసేందుకు ముగ్గుల పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయని సీపీఐ(ఎం) నల్లగొండ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. ఆదివారం మండలంలోని గుజ్జ గ్రామంలో సంక్రాంతిని పురస్కరించుకొని వెలిజాల బిక్షం జ్ఞాపకార్థం డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వెల్లి చాలా బిక్షం భవననిర్మాణ కార్మిక సంఘం సభ్యునిగాచేరి ఈ ప్రాంతంలో పార్టీ



నిర్మాణం కోసంఎంతగానో కృషి చేశారన్నారు. శత్రువులకు తలవంచకుండా నిరంతరం పేద ప్రజల కోసం ప్రజా ఉద్యమాలు నిర్వహించాలన్నారు. తుదిశ్వాస విడిచే వరకు నీతి నిబద్ధతతో పార్టీలో కొనసాగినట్లు గుర్తుచేశారు. ఆయన జ్ఞాపకార్థం డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం క్రీడలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ముగ్గుల పోటీలో పాల్గొన్న 49 మంది మహిళలకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.డివైఎఫ్ఐ నాయకులు బొమ్మగూని వెంకన్న అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి, పీఏసీఎస్ చైర్మెన్ దోడ యాదిరెడ్డి, సర్పంచ్ మైల యాదవరెడ్డి, మాజీ సర్పంచులు శ్రీపతి రాంరెడ్డి, చాడ నరసింహ, మాజీ ఎంపీటీసీ వెలిజాల రామచంద్రం, పాలసంఘం చైర్మెన్ పగిళ్ల నరసింహ, బొమ్మగొని శంకరయ్య, మార్త శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

ఐటి మంత్రిని కలిసిన రేషన్ డీలర్ల సంఘం

నవతెలంగాణ-భువనగిరిరూరల్

యాదాద్రి భువనగిరి జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎలుగల రాజయ్య ఆదివారం రాష్ట్ర ఐటీశాఖ మంత్రి శ్రీధర్ బాబుని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ డీలర్ల సమస్యలను పరిష్కరించాలని మంత్రిని కోరగా, మంత్రి మాట్లాడుతూ తెలంగాణలో ఉన్నటువంటి రేషన్ షాపులు మినీ సూపర్ మార్కెట్ల తీర్చిదిద్దనున్నట్లు , సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ సారికాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడానికి డీలర్లు కూడా భాగస్వాములు అయినారని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మంత్రికి తెలిపారనీ అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ప్రమోద్ కుమార్, మాజీ చైర్మన్ బర్రె జహంగీర్, రాష్ట్ర పీసీసీ మెంబర్ తంగేడు పెల్లి రవికుమార్ లు పాల్గొన్నారు.

క్రీడాకారులకు స్పోర్ట్స్ డ్రెస్ పంపిణీ

నవతెలంగాణ-అడ్డగూడూరు

మండల పరిధిలోని మానాయకుంట గ్రామంలో సాహుభారత్‌యూత్ అసోసియేస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కబడ్డీ టోర్నమెంట్‌కు మాజీ మంత్రివర్యులు దామోదర్‌రెడ్డి ఫోటోతోఉన్న డ్రెస్సులను, అడ్డగూడూరు కాంగ్రెస్ పార్టీ మండల యువ నాయకులు ఫోటోతో ఉన్న కబడ్డీ డ్రెస్సులను క్రీడాకారులకు బహుకరించిన తుంగతుర్తి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు గూడెపు నాగరాజు ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ కబడ్డీ క్రీడల్లో పాల్గొంటే శారీరకంగా ధృఢంగా, మానసికంగా ఉల్లాసంగా ఉంటారన్నారు, యువత చదువుతోపాటు క్రీడలలో కూడా ముందుండాలన్నారు. ఈ కార్యక్రమంలో కబడ్డీ క్రీడాకారులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

బీర్ల ఐలయ్యను సన్మానించిన ఆర్యవైశ్యులు

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలం రఘునాథపురం ఆర్యవైశ్యులు ఆదివారం ప్రభుత్వవిప్ బీర్ల ఐలయ్యను చేనేత శాలువలతో సత్కరించారు. రఘునాథపురం గ్రామంలో గ్రామ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉప్పల సిద్ధిలింగం ఆధ్వర్యంలో సత్కరించగా ఆయన కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు గందేశంకర్, ఉపాధ్యక్షులు బిజ్జాల విశ్వనాథం, ప్రధాన కార్యదర్శి బిజ్జాల రమేష్, కోశాధికారి చెట్లపల్లి శ్రీధర్, కార్యదర్శి బిజ్జాల వెంకట్ లింగం, గ్రామంలోని ఇతర ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

- ఐద్వా జిల్లా అధ్యక్షురాలు అవ్వారు రామేశ్వరి

నవతెలంగాణ-చౌటుప్పల్

మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు అవ్వారు రామేశ్వరి అన్నారు. ఆదివారం ఐద్వా ఆధ్వర్యంలో పట్టణకేంద్రంలోని చందన పాఠశాల ఆవరణలో మహిళలకు ముగ్గులు, మ్యూజికల్ చైర్ పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబర్చిన విజేతలకు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ బడుగు శ్రీరాములుతో కలిసి బహుమతులు ప్రదానంచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయన్నారు. ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న అన్ని అభివృద్ధి, సంక్షేమ పథకాలను మహిళలు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా సభ్యురాళ్లు జయమ్మ, రేష్మ, మహిళలు పాల్గొన్నారు.

రామచంద్రారెడ్డి ఆశయాలు కొనసాగిస్తాం

- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జి శ్రీనివాసచారి

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

కీసరి రామచంద్రారెడ్డి ఆశయాలను పార్టీ ఎప్పటికీ మరువదని సిపిఐ(ఎం) యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ సభ్యులు జి. శ్రీనివాసచారి అన్నారు.ఆదివారం మండలంలోని శేరిగూడెం గ్రామంలో కీసరి రామచంద్రారెడ్డి 7వవర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ రామచంద్రారెడ్డి మార్క్సిస్టుపార్టీ ఆధ్వర్యంలో గ్రామానికి మొదటి సర్పంచిగా ఎన్నికై పేదలకు ఇండ్ల స్థలాలు ఇప్పించారన్నారు. కూలీరేట్లు పెరగాలని నిరంతరం పేదల సమస్యల పరిష్కారం కోసం పోరాడుతు మార్క్సిస్టు పార్టీని ముందు తీసుకుపోయినట్లు



గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం)నాయకులు జి సుదర్శన్ చారి,కర్తాల బిక్షం, బద్దం మల్లారెడ్డి, బండారు మల్లారెడ్డి, రాచ కొండ రాములు, సింగం నరసింహ, దోనూరి నారా యణ్ రెడ్డి, గండు ప్రతాపరెడ్డి, మాధ వరెడ్డి, అర్ గిరి బాబు, కుటుంబ సభ్యులు కేసరి పర్వతరెడ్డి, భూప తిరెడ్డి, పురు షోత్తంరెడ్డి, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

ముగ్గుల పోటీలు సృజనాత్మకతను కలిగిస్తాయి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేక అశోక్ రెడ్డి

నవతెలంగాణ-రామన్నపేట

ముగ్గుల పోటీలు సృజనాత్మకతను కలిగిస్తాయని సిపిఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేక అశోక్ రెడ్డి, వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, రామన్నపేట మాజీ ఎంపిటిసి సాల్వేర్ అశోక్, వెల్లంకి గ్రామ శాఖ కార్యదర్శి ఆవనగంటి నాగేష్, ఎంపీటీసీ ఎర్రోళ్ల లక్ష్మమ్మ నరసింహ అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, పిఎన్ఎం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో కామ్రేడ్ మునుకుంట్ల ఎల్లయ్య, విద్యార్థి సంఘం నాయకురాలు కందుల సరిత స్మారకార్థం, మండలంలోని వెల్లంకి గ్రామంలో ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, సిపిఐఎం పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ నిర్వహించారు. ముగ్గుల పోటీలో విజయం సాధించిన విజేతలకు మొదటి బహుమతిగా రూ 5016, ద్వితీయ బహుమతిగా రూ 2016, తృతీయ, కన్సోలేషన్ బహుమతులుగా నగదు



పురస్కారంతోపాటు జ్ఞప్తిగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి గాదె నరేందర్, ఐద్వా నాయకురాలు పాల్వంచ లక్ష్మి, నాయకులు కందుల హనుమంతు, మునుకుంట్ల లెనిన్, గొరిగె సోములు, సహాయ కార్యదర్శి తాటిపాముల శ్రీశైలం, ఆవనగంటి స్వామి, అవనగంటి హరీష్, పోచబోయిన మల్లేశం, గంజి రంగయ్య, తాటిపాముల స్వామి, వెంకట్ రెడ్డి, పిట్టల శ్రీనివాస్, కుందూరు వెంకటేశ్వర్లు, ఆవనగంటి లింగస్వామి, కర్రె బిక్షం, తదితరులు పాల్గొన్నారు.

విదేశం వద్దు.. స్వదేశం ముద్దు..

- తండ్రి వ్యాపారంలో రాణిస్తున్న ఉప్పల వీక్షిత్

నవతెలంగాణ-భువనగిరిరూరల్

స్వదేశం అభివృద్ధి కోసం, విదేశీ ఉద్యోగం వదిలి, రైతు సేవకోసం నేనుసైతం అంటున్నాడు ఉప్పల వీక్షిత్. భువనగిరి పట్టణంలోని ఉప్పల రమేష్‌గుప్తా కుమారుడు ఉప్పల వీక్షిత్ ఆస్ట్రేలియాలోని మేల్ బోర్న్ సిటీలో మాస్టర్ ఆఫ్ సైన్స్‌ఇన్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ కోర్సు పూర్తి చేసి విదేశాల్లో ఉన్నత ఉద్యోగం సంపాదించాడు. కానీ స్వదేశంలో సేవ చేయాలని స్వదేశము అభివృద్ధి కోసం పాటుపడాలని విదేశాల్లో ఉన్న ఉద్యోగాన్ని ఆర్థిక వనరులను వదిలి, స్వదేశానికి వచ్చి రైతు సేవలో నేను సైతం అంటూ, తన తండ్రి ఉప్పల రమేష్ గుప్తా స్థాపించిన బాలాజీ వెటర్నరీ మెడికల్ వ్యాపారాన్ని ముందుకు తీసుకు వెళ్తూ రైతులకు సేవ చేస్తున్నాడు. ఉన్నత చదువుల కోసం ఆస్ట్రేలియాకు వెళ్ళాడు, అక్కడ మాస్టర్ ఆఫ్ సైన్స్ ఇన్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ కోర్స్ పూర్తి చేసి, ఉన్నత ఉద్యోగంలో స్థిరపడ్డాడు. కానీ రైతులకు సేవ చేయాలనే ఉద్దేశంతో భారత దేశ అభివృద్ధి కోసం నేను సైతం ఆ ఉద్యోగాన్ని వదిలి స్వదేశీ బాట పట్టారు.

రైతు సేవలో నేను సైతం..

తన తండ్రి ఉప్పల రమేష్ గుప్తా 30 సంవత్సరాల క్రితం స్థాపించిన బాలాజీ వెటర్నరీ పశువుల మందుల దుకాణం దుకాణంను విస్తరించి, రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తున్నాడు. రైతులకు నాణ్యతతో కూడిన మందులు సప్లై చేయడమే ధ్యేయంగా పనిచేస్తున్నాడు. ఏ ఒక్క రైతు కూడా ఇబ్బంది పడకుండా వారికి ఆమందు యొక్క ఒక ప్రొఫార్మలను వివరిస్తూ, వెటర్నరీ డాక్టర్ల నిపుణుల సలహాల మేరకు ఇవ్వాలని రైతులకు సూచిస్తున్నాడు.

గంప నాగేందర్ కుటుంబానికి పరామర్శ

- ఐటీ పురపాలక శాఖ మంత్రి శ్రీధర్‌బాబు

నవతెలంగాణ-భువనగిరి

రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గంప నాగేందర్ తల్లి మంచాల సరోజనమ్మ వారం రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఐటి, పురపాలక శాఖ రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు గంప నాగేందర్ స్వగ్రామమైన భువనగిరికి వచ్చారు. ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. నాగేందర్ కుటుంబాన్ని పరామర్శించారు. తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మంత్రి వెంట ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పీసీసీ కార్యదర్శి పోత్నాక్ ప్రమోద్ కుమార్ పీసీసీ ప్రత్యేక ఆహ్వానిత సభ్యులు తంగళ్ళపల్లి రవికుమార్, మున్సిపల్ మాజీ చైర్మెన్ బర్రె జహంగీర్, రైస్ మిల్లర్ అసోసియేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా నాయకులు పసుపునూరి నాగభూషణం, మార్తా వెంకటేష్, కాంగ్రెస్ నాయకులు బీస్కుంట సత్యనారాయణలు ఉన్నారు.

దేహదారుఢ్యానికి క్రీడలు ఎంతో ఉపయోగం

- చౌటుప్పల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్.దేవేందర్

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

చౌటుప్పల్ మండలం జైకేసారం గ్రామంలో Dyfi, sfi ఆధ్వర్యంలో సంక్రాంతి క్రిడోత్సవాల్లో భాగంగా ఆదివారం వాలీబాల్ పోటీలను ప్రారంభించి C.I దేవేందర్ మాట్లాడుతూ మట్టిలో మాణిక్యాలను వెలికి తీసేందుకు క్రీడలు ఉపయోగపడతాయని అన్నారు. నేటి తరంయువకులు అనేక దురలవాట్లకు బానిసలై పెడదారిన పడుతున్నారని అన్నారు. స్మార్ట్‌ఫోన్ల ప్రభావంతో మూగజీవులుగా బతుకుతున్నారని అన్నారు. ఇలాంటి తరుణంలో గత 34 సంవత్సరాలుగా యువతీ యువకులలో క్రీడా నైపుణ్యాన్ని వెలికితీసే ప్రయత్నంలో డివైఎఫ్ఐ ముందంజలో ఉందని అన్నారు. ఈ క్రీడలను యువతి, యువకులు ఉపయోగించుకోవాలని చెప్పారు. DYFI గ్రామ కమిటీ ఆధ్వర్యంలో సిఐ, ఎస్. దేవేందర్‌ను ఘనంగా సన్మానించారు. అదేవిధంగా డివైఎఫ్ఐ యాదాద్రిభువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం వెంకటేష్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహించి క్రీడలకు క్రీడాకారులకు ప్రత్యేకమైన నిధులు కేటాయించి గ్రామీణ స్థాయి క్రీడలకు పెద్దపీట వేయాలని బడ్జెట్లో క్రీడలకి ప్రత్యేకమైన నిధులు కేటాయించాలని, గ్రామాలలో ఏర్పాటుచేసిన క్రీడా మైదానాలలో క్రీడా సామాగ్రిని క్రీడాకారులకు క్రీడా నైపుణ్యాన్ని మెరుగుపరచాలని అన్నారు. ఈ కార్యక్ర మంలో DYFI జిల్లా ఉపాధ్యక్షులు పల్లె మధుకృష్ణ గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రాగిరు కిష్టయ్య నాయకులు బొడిగె లింగస్వామి, పొట్ట శ్రీనివాస్ క్రీడోత్సవాల కన్వీనర్ తుపాకుల సాయి, దొడ్డి లింగస్వామి, పాలమాకుల రాకేష్, బోదాస్ నరేష్, అన్నం రాముడు, పొట్ట సుందర్, మాధగోని బాపూజీ, రాగిరు నవీన్, మాధగోని లింగస్వామి, తలాటి రాజు తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ స్థాయి క్రీడలను నూతన ప్రభుత్వం ప్రోత్సహించాలి

- డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి- గడ్డం వెంకటేష్

నవతెలంగాణ-వలిగొండరూరల్

నూతన కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణ స్థాయి క్రీడలను ప్రోత్సహించాలని దాని కోసం ప్రత్యేక బడ్జెట్ సమావేశాలు నిర్వహించి అధిక నిధులు కేటాయించాలని డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం వెంకటేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు అన్నారు. ఆదివారం పులిగిల్ల గ్రామంలో ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్ ను గ్రామ సర్పంచ్, ఎంపీటీసీ లతో కలిసి ప్రారంభించిన అనంతరం డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వెంకటేష్ మాట్లాడుతూ గత ప్రభుత్వాలు గ్రామీణ స్థాయిలో ఉన్న యువతను వారి క్రీడా నైపుణ్యాన్ని వెలికితీయకుండా నిర్లక్ష్యం వహించారని నూతన ప్రభుత్వం అయినా గ్రామీణ స్థాయి క్రీడలను ప్రోత్సహించేందుకు ప్రత్యేక బడ్జెట్ సమావేశాలు నిర్వహించి అధిక నిధులు కేటాయించాలని అన్నారు. గ్రామాలలో ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసి క్రీడాకారులను ప్రోత్సహించి వారికి తగిన ప్రాధాన్యతను ఇవ్వాలని, ప్రభుత్వం నుండి ప్రోత్సాహం గ్రామీణ స్థాయి క్రీడలకు అధికంగా ఉండాలని వారు డిమాండ్ చేశారు. గ్రామాలలో అనేకమంది క్రీడాకారులు మట్టిలో మాణిక్యాల లాగా ఉన్నారని వారిని పాలక ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం వల్ల వారి నైపుణ్యం కనుమరుగయ్యి గ్రామీణ స్థాయి క్రీడలకు ప్రాధాన్యత లేకుండా పోతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం గ్రామాలలో క్రీడా మైదానాలు ఏర్పాటు చేసిన క్రీడా మైదానాలలో క్రీడా సామాగ్రి లేక వెలవెలబోతున్నాయని వారు అన్నారు. క్రీడలకు ప్రారంభ సూచికగా డివైఎఫ్ఐ జెండాను గ్రామ శాఖ కార్యదర్శి వడ్డేమాన్ మధు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమనికి ఎస్ఎఫ్ఐ గ్రామశాఖ కార్యదర్శి వేముల జ్యోతి బస్ అధ్యక్షత వహించగా ఈకార్యక్రమంలో మాజీ ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి సిర్పంగి స్వామి, క్రీడోత్సవాల దాతకళ్లెం సుదర్శన్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ జక్క వెంకట్‌రెడ్డి ఎంపిటిసి బండారి ఎల్లయ్య, ఉప సర్పంచ్ పైళ్ళ రవీందర్ రెడ్డి సీఐటియు రాష్ట్ర నాయకులు పైళ్ళ గణపతి రెడ్డి, బుగ్గ చంద్రమౌళి, రైతు సంఘం నాయకులు వాకిటి వెంకట్ రెడ్డి, ఎస్ఎఫ్ఐ గ్రామ శాఖ కార్యదర్శి బుగ్గ ఉదయ్ కిరణ్, నాయకులు వేములచంద్రయ్య, మరబోయిన నరసింహ, దొడ్డి బిక్షపతి, విద్యా కమిటీ చైర్మన్ వేముల యేసయ్య,డివైఎఫ్ఐ నాయకులు వరికుప్పల నరసింహ, వడ్డేమాన్ రవి, మారబోయిన ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.



పుట్టపాకలో వాలీబాల్ పోటీలు

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

సంక్రాంతి సందర్భంగా మండలంలోని పుట్టపాక గ్రామంలో మర్రి నర్సిరెడ్డి స్మారక ట్రస్టు సహకారంతో ఎస్ఎఫ్ఐ,డివైఎఫ్ఐ, ఐద్వా ఆధ్వర్యంలో ఆదివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. 2రోజుల పాటు యువతకు వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నారు. ఆదివారం బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమంలో డివైఎఫ్ఐ రాష్ట్ర మాజీ కార్యదర్శి ఐతగొని విజయ్, ఎంపీటీసీ మర్రి వసంత నర్సిరెడ్డి, సీపీఎం సీనియర్ నాయకులు దొంతగాని పెద్దులు మాట్లాడారు. యువకులు, మహిళల్లో సృజనాత్మకతను వెలికితీసే ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, ఐద్వా కమిటీలను అభినందించారు. ఈ సందర్భంగా వాలీబాల్ పోటీల్లో గెలుపొందిన వారికి పానుగుల నాగమణిశంకర్, ఉపసర్పంచ్ వర్కల చంద్రశేఖర్ సహకారంతో ప్రథమ, ద్వితియ బహుమతులని విజేతలకు అందజేశారు. ముగ్గుల పోటీల్లో గెలుపొందిన వారికి ఎం ఎన్ ఆర ట్రస్ట్ సహకా రంతో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహు మతులు, మరో ముగ్గురికి కన్సోలేషన్ బహుమతులు, పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ప్రోత్సాహక బహుమ తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం టౌన్ కార్యదర్శి పిట్ట రాములు, సీనియర్ జర్నలిస్ట్ మర్రి మహేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు ఐతరాజు గాలయ్య, ఎస్ఎంసి చైర్మన్ పిట్ట గలయ్య, వార్డు సభ్యులు పిట్ట రామచంద్రం, కొత్త శ్రీకాంత్, పానుగుల నాగమణి శంకర్, డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు దొంతగాని అమరేందర్,నాయకులు కేసిరెడ్డి జయమ్మ యాదవరెడ్డి,శివసెట్టి లాలయ్య,యాదయ్య, కర్నాటి రామచంద్రం, కొంగరి మారయ్య, బోయిని మల్లేష్,వంగూరి సాయికిరణ్, నడికుడి నర్సింహ,మర్రి జంగారెడ్డి,చెరుకు వెంకటేష్, కర్నాటి నరేష్, కర్నాటి లింగస్వామి, ఐతరాజు లింగస్వామి,సుక్క స్వామి, మర్రి మల్లారెడ్డి, గాజుల మహేష్, జోకు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా భోగి వేడుకలు

నవతెలంగాణ-ఆలేరుటౌను

ఆలేరు మండలంలోని పలుగ్రామాలలో, పట్టణంలో భోగి పండుగ వేడుకలు ఘనంగా భక్తిశ్రద్ధలతో ప్రజలు నిర్వహించారు. పిల్ల ముందు గొబ్బెమ్మలు పెట్టి, వాకిళ్లను ముగ్గులతో ముస్తాబు చేశారు. హరిదాసులు బసవన్నలని ఆడించారు.యువత మాంజాలతో పతంగులను ఎగురవేస్తూ కేరింతలు కొట్టారు. మహిళలు ఇళ్లలో పిండి వంటలు చేస్తూ బిజీ బిజీగా గడిపారు. ఆలేరు శాసనసభ్యులు రాష్ట్ర ప్రభుత్వ విప్పు బీర్ల ఐలయ్య, మరి నల్లగొండ జిల్లా డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు డాక్టర్ నగేష్, బూడిద బిక్షమయ్య, టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి బోట్ల పరమేశ్వర్ ఉమ్మడి జిల్లా ప్రజలకు భోగి ,సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. మంత్రి శ్రీధర్ బాబుకు ఘనంగా స్వాగతం నవతెలంగాణ భువనగిరి రాష్ట్ర ఐటీ పురపాలక శాఖ మంత్రి శ్రీధర్ బాబు యాదాద్రి భువనగిరి జిల్లాకు విచ్చేసిన



సందర్భంగా భువనగిరిలో కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలికారు ఈ సందర్భంగా పలు అంశాలను వారి దృష్టికి తీసుకెళ్లారు ఈ కార్యక్రమంలో పిసిసి కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, తంగళ్ళపల్లి రవికుమార్, మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్, బిస్కుంట్ల సత్యనారాయణ, దేవరకొండ నరసింహ చారి పాల్గొన్నారు రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించండి తెలంగాణ రాష్ట్రంలో రేషన్ డీలర్లు పడుతున్న ఇబ్బందులను మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి జిల్లా అధ్యక్షులు ఎలగల రాజయ్య తీసుకెళ్లి సమస్యల వినతి పత్రం అందజేశారు.

డ్రగ్ మాఫియాను అరికట్టాలి

నవతెలంగాణ-భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లాలో డ్రగ్ మాఫియాను అరికట్టాలని శివసేన జిల్లా అధ్యక్షులు పూస శ్రీను డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక ప్రిన్స్ చౌరస్తా వద్ద శివసేన నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత లేని డాక్టర్లు కొందరు మెడికల్ హాలు ఫార్మసిస్టు లేకుండా నడిపిస్తున్నారని తెలిపారు. అధిక ధరకు అవసరం లేని మందులను ప్రజలకు అంటగట్టి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని తెలిపారు. డాక్టర్లు వైద్యం కంటే మెడికల్ హాల్ మీద సంపాదన మీదనే దృష్టి పెట్టారన్నారు అవసరం లేని మందులు రాస్తున్నారని తెలిపారు. కొందరు డాక్టర్లు సూచించిన మందులు కాకుండా వారే డాక్టర్లయి మెడికల్ హాల్ నిర్వాహకులు మందులు ప్రజలకు ఇస్తున్నారని తెలిపారు. వెంటనే ఈ మాఫీ యాను అరికట్టాలని విజ్ఞప్తి చేశారు.

పేదల సమస్యలపై పోరాడేది కమ్యూనిస్టులే

- సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు

నవతెలంగాణ-చౌటుప్పల్

పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడేది కమ్యూనిస్టులేనని సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు అన్నారు. ఆదివారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో పార్టీ మున్సిపల్ శాఖ సమావేశం పగిళ్ల మోహన్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. చౌటుప్పల్ మండలంలో పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త సైనికునిలా పనిచేయాలన్నారు. నక్కలగండి ఎత్తిపోతల ప్రాజెక్టును పూర్తిచేసి మునుగోడు నియోజకవర్గానికి సాగునీరు అందించాలన్నారు. ఈ సమావేశంలో ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య, మండలకార్యదర్శి పల్లె శేఖర్‌రెడ్డి, నాయకులు ఉడుత రామలింగం, కొండూరు వెంకటేశ్, టంగుటూరి రాములు, బద్దుల సుధాకర్, రొండి నర్సింహ, దాసరి అంజయ్య, యాదయ్య, బిక్షపతి, మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

శాస్త్రీయ విజ్ఞానం నేర్చుకోవాలి

- విజ్ఞాన దర్శిని రాష్ట్ర అధ్యక్షులు రమేష్

నవతెలంగాణ-భువనగిరి

విద్యార్థులు శాస్త్రీయ విజ్ఞానాన్ని నేర్చుకోవాలని విజ్ఞాన దర్శిని రాష్ట్ర అధ్యక్షులు టి. రమేష్ తెలిపారు. సోమవారం సంక్రాంతి పండుగ పురస్కరించుకొని ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో, అమర్ టెంట్‌హౌస్ సహకారంతో మహిళలకు, చిన్నారులకు ఆరే విజయకుమార్ అధ్యక్షతన వేరువేరుగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన రమేష్ మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు విద్యను అర్జించి శాస్త్రీయ దృక్పథం నేర్చుకోవాలన్నారు. ప్రశ్నించే గుణాన్ని అలవర్చుకోవాలన్నారు. మూఢనమ్మకాలు తొలగించుకోవాలని కోరారు. సంక్రాంతి పండుగ సందర్భంగా వేసేముగ్గులు ఎంతో ఆకట్టుకున్నాయని తెలిపారు. ఆ ముగ్గుల స్థానంలో సంస్కృతితో పాటు ప్రజలను చైతన్యవంతం చేసే ముగ్గులు రావాలని కోరారు. ప్రతి ఒక్కరి సొత్తు కాదని ప్రతి ఒక్కరూ ఇష్టంతో చదువుకుంటే ఆశించిన ఫలితాలు వస్తాయన్నారు. ఈ దేశాన్ని ఎంతో మంది మహిళలు పరిపాలించిన చరిత్ర ఉందన్నారు. నేడు దేశరాష్ట్రపతి ద్రౌపదిముర్ము ఉందని విషయాన్ని గుర్తు చేశారు. వారు రాణించిన రీతిలోనే ప్రతి ఒక్కరు వివిధ రంగాల్లో రాణించాలన్నారు. పిల్లలు బ్యాడ్‌టచ్, గుడ్‌టచ్‌లను తెలుసుకోవాలన్నారు. కళాశాలల్లో ర్యాగింగ్‌పై ఎప్పటికప్పుడు తల్లిదండ్రులకు,



ఉపాధ్యాయులకు తెలపాలని కోరారు. నిర్లక్ష్యం వహించవద్దని విజ్ఞప్తి చేశారు. నిర్లక్ష్యం చేస్తే ప్రమాదం పెద్ద ఎత్తున వస్తుందని హెచ్చరించారు. ప్రస్తుతం తెలంగాణలో సుమారు 30 నుండి 35 శాతం మంది మహిళలు తమ భర్త తాగుడు వల్ల వితంతువులు అవుతున్నారని వారు వితంతు పెన్షన్ కు దరఖాస్తులు పెడుతున్నారన్నారు. ఆ కుటుంబాలు వీధుల పాలవుతున్నాయని ఆవేదన వ్యక్తపరిచారు. మద్యాన్ని మాన్పించడానికి మహిళలకు కృషి చేయాలన్నారు. దేశానికి, సమాజానికి ప్రమాదమని తెలిపారు. వైఎల్ఎస్ఎస్ బ్యాంక్ వైస్ చైర్మన్ కొలుపుల వివేకానంద మాట్లాడుతూ భువనగిరి పట్టణం హనుమాన్ వాడలో 30 సంవత్సరాలుగా ముగ్గుల పోటీలను క్రీడా పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ పోటీలు ఆనందం కోసం మాత్రమే కాదని జీవితంలో ఎదురయ్యే సమస్యలను ఎలా పరిష్కరించుకోవాలి అనే అంశాలపై చైతన్యం తీసుకురావడమే లక్ష్యము అన్నారు. నేడు దేశంలో మహిళల అక్రమ రవాణా పెద్ద ఎత్తున జరుగుతుందన్నారు. దీనిని అరికట్టడానికి ప్రభుత్వము, ప్రజలు ముందుకు రావాలన్నారు .నిరుపేదలు, కుటుంబ పరిస్థితులు, కోపంతోటి ఇల్లును విడిచిన మహిళలను, చిన్నారులను ప్రలోభపెట్టి అక్రమ రవాణా చేస్తున్నారని ఆవేదనవ్యక్తం చేశారు. ఈ సమస్యల నుండి బయటపడాలని కోరారు. ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ముత్యాలు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. న్యాయ నిర్ణయాలుగా కొలుపుల శ్రీనిజ, సోను, నిక్కిలు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) శాఖ కార్యదర్శి బర్ల వెంకటేష్, నాయకులు వడ్డె కృష్ణ విద్యార్థి నాయకులు కొలుపుల నిఖిలేశ్వర్, అజయ్ సింగ్, భీమ్ రాజ్, అరిగె విక్రాంత్, బర్గె కిరణ్, వినోద్, కొలుపుల సోహన్ పాల్గొన్నారు.

టెన్త్ మెమో పోయినది

వెన్నమళ్ళ ఉదయ్ కమల్ S/o శ్రీ రాములు, R/o మిర్యాలగూడకు చెందిన టెన్త్ మెమో నెం. VK339206 గలది. ఇంటి నుండి ఆటోలో బస్టాండుకు వెళు తుండగా పోయినది. దొరికిన వారు ఈ క్రింది సెల్ నెంబర్‌కు అందజేయగలరు.
సెల్ : 8106204808.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
సోమవారం | జనవరి 15, 2024 | www.navatelangana.com

మంత్రి కోమటిరెడ్డిని కలిసిన మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి



నవ తెలంగాణ-చిట్యాల టౌన్

రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమా ఆటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా ఆదివారం కలిసిన మాజీ శాసనమండలి సభ్యులు చెరుపల్లి సీతారాములు ఆయనతోపాటు సోదరుడు, మంత్రి చిన్ననాటి మిత్రుడు సహ విద్యార్థి అయిన చెరుపల్లి రామచంద్రం కుటుంబ సభ్యులతో కలిసి మంత్రికి పుష్పగుచ్ఛనిచ్చి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారి ఇరువురు చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు.

ఆరోగ్య మిత్రల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-మర్రిగూడ



తెలంగాణ రాష్ట్రంలో గత 16 సంవత్సరాలుగా ఆరోగ్యశ్రీ విభాగంలో విధులు నిర్వహిస్తున్న ఆరోగ్య మిత్రుల సమస్యలను పరిష్కరించాలని ఆరోగ్యశ్రీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గిరి యాదయ్య శనివారం మండల కేంద్రానికి వచ్చిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు.ఆరోగ్య మిత్రలు అందరూ డిగ్రీ విత్ కంప్యూటర్ నాలెడ్జ్ కలిగి ఉన్నారని అందరిని స్కిల్డ్ ఎంప్లాయిస్ గా గుర్తించి డాటా ప్రాసెసింగ్ ఆఫీసర్ క్యాడర్ గాని,లేదా హెల్త్ అసిస్టెంట్ క్యాడర్ గాని కల్పించి ,ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు.చాలీచాలని వేతనాలతో కుటుంబ పోషణ భారంగా మారి చాలామంది ఉద్యోగస్తులు తీవ్ర ఒత్తిడికి లోనై అనారోగ్యం పాలవుతున్నారని,ప్రభుత్వం మానవతా దృక్పథంతో ఆరోగ్య మిత్రులను ఆదుకోవాలని కోరారు.

మరో ఐడీఏ బొల్లారంగా మారనున్న వెలిమినేడు !

- ఈనెల 19న చేపట్టనున్న ప్రజాభిప్రాయ సేకరణ.. ఆపాలంటున్న స్థానికులు

నవతెలంగాణ-చిట్యాలటౌన్

వెలిమినేడు ప్రాంతానికి ఏమైంది, కాలుష్యం కోరలు చాస్తుంది. దుమ్ము, ధూళి, పొగ ఇతర రూపాల్లో విస్తరిస్తున్న కాలుష్యంతో చిట్యాల మండలంలోని పిట్టంపల్లి గ్రామ శివారులో గల ఎంపిఎల్ స్పాంజ్ ఐరన్ ఫ్యాక్టరీ వల్ల వెలిమినేడు, పిట్టంపల్లి, ఏపూరు, సుంకెనపల్లి, గుండ్రాంపల్లి, బొంగోని చెరువు గ్రామాల చుట్టుపక్కల ఉన్న సుమారు 20 గ్రామాలు వాయు, నీటి కాలుష్యంతో అక్కడి పంట పొలాలు, పక్షులు, పశుసంపద పూర్తిగా నాశనం అవుతున్నాయి. కాలుష్యమైన గాలిc పీల్చడంతో శ్వాస కోశ వ్యాధులు గురై జీవన మనుగడ ప్రశ్నార్థకంగా మారితోంది. చిట్యాల మండలంలోని గ్రామాలేకాక ఇతర మండలాల్లో కూడా గాలి నాణ్యత తగ్గుతుందc ఇక్కడి ప్రజలు వాతావరణ ఁపుణులు ఆందోళన చెందుతున్నారు. ఈ ప్రాంతంలో ఉన్నటువంటి సుమారు 10 కెమికల్ కంపెనీలు సాయంత్రం 6 గంటల తర్వాత వెదజల్లే విషవాయువుల వల్ల ఈ ప్రాంతం నుండి ప్రయాణిస్తున్న ప్రయాణికులకు సరియైన ఆక్సిజన్ అందక ఇబ్బందులకు గురవుతున్నారు. ఇంత పెద్ద ఎత్తున విషం చిమ్ముతున్న ఈ ఎంపిఎల్ స్పాంజ్ ఐరన్ ఫ్యాక్టరీకి అనుసంధానంగా అదనపు నిర్మాణ ఏర్పాటుకు అనుమతులు కొరకు దరఖాస్తు చేసుకున్నారు. ఈనెల 19న చేపట్టనున్న ప్రజాభిప్రాయ సేకరణ ఆపాలని, అధికారులు వెంటనే స్పందించి వెలిమినేడు ప్రాంతం మరో ఐడిఏ బొల్లారం గా మారకుండా చూడాలని అధికారులను, స్థానిక ప్రజా ప్రతినిధులు కఠినంగా వ్యవహరించాలని ఈ ప్రాంత ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.



బొంతల చంద్రారెడ్డి వెలిమినేడు గ్రామ మాజీ సర్పంచ్



ఎంపిఎల్ స్పాంజ్ ఐరన్ ఫ్యాక్టరీ వలన వాయు కాలుష్యంతో శ్వాసకోశ వ్యాధులు వస్తున్నాయి. ఈ ప్రాంత వ్యవసాయ భూముల్లో పండ్ల తోటలు, వరి, పత్తి పంటలు పూర్తిగా దెబ్బతింటున్నాయి. కలుషితమైన పశు గ్రాసం తిc పశువులు చcపోతున్నాయి. చుట్టుపక్కన ఉన్న రైతులకc పంట నష్టపరిహారం చెల్లించి రైతుల నోళ్ళు ముగిస్తున్నారు. కానీ వాయు కాలుష్యంతో వచ్చే ఇబ్బందుల వల్ల ఈ ప్రాంత ప్రజల మనుగడకే ప్రశ్నార్థకం అవుతుందc వెలిమినేడు గ్రామ మాజీ సర్పంచ్ బొంతల చంద్రారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఫ్యాక్టరీల వల్ల కొంతమంది కాంట్రాక్టర్లకc లబ్ధి చేకూరుతుంది అc అన్నారు. అధికారులు ,ప్రభుత్వము ప్రజాభిప్రాయాcకి అనుగుణంగా cర్ణయాలు తీసుకోవడం లేదc ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

పంటల దిగుబడి తగ్గింది: మెట్టు పరమేష్ యాదవ్ (పిట్టంపల్లి గ్రామ ఉపసర్పంచ్)



ఎంపీఎల్ స్పాంజ్ ఐరన్ ఫ్యాక్టరీ వల్ల మా ప్రాంతంలో వరి, పత్తి పంటలు దిగుబడి తగ్గింది. దీంతో తీవ్రంగా నష్టపోతున్నాం. వాయు కాలుష్యంతో గ్రామాలలో శ్వాసకోశ, చిన్న వయసులోనే మూత్రపిండాల వ్యాధులకు గురవుతున్నాం. ఈ ఫ్యాక్టరీ వల్ల జరిగే నష్టాలను గతంలోనే జిల్లా పర్యావరణ అధికారుల, జిల్లా కలెక్టర్, మండల తహసిల్దార్‌లకు వినతి పత్రాలు ఈ ప్రాంత ప్రజలు ఇచ్చాం. ఈనెల 19న జరిగే ప్రజా సేకరణను అన్ని వర్గాల ప్రజలు వ్యతిరేకించాలి.

పరిశ్రమ విస్తరణను నిలిపివేయాలి: కత్తుల లింగస్వామి (తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు)



చిట్యాల మండలంలోc వెలిమినేడు గ్రామంలోఎంపీఎల్ స్టీల్ ఇండస్ట్రీ పరిశ్రమ విస్తరణకc అనుమతులను ఇవ్వద్దc తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కత్తుల లింగస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా పోరాటం చేసిన ఫలితంగా కొద్దిరోజులు పరిశ్రమ మూతపడి మళ్లీ విస్తరణ చేయడం తగదc, కంపెనీ విస్తరణ తక్షణమే cరుదల చేయాలc లేcఎడలా వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన, పోరాటాలను ఉధృతం చేస్తామc హెచ్చరించారు.

అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి దంపతులు



నవతెలంగాణ-నల్గొండ టౌన్

ధనుర్మాస ఉత్సవాల సందర్భంగా ఆదివారం నల్లగొండ పట్టణంలోని రామగిరి సీతారామ చంద్రస్వామి ఆలయ ఆవరణంలో ఉన్న మైదానంలో ఆండాలమ్మ, కళ్యాణం కన్నుల పండుగగా జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు అధికార అధికార ప్రముఖులు పాల్గొన్నారు. నల్లగొండ శాసనసభ్యులు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దంపతులు అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి అన్వితామై కళ్యాణోత్సవం జరిపించారు. ఆభరణాలు పుష్పమాలతో విశేషంగాలంకరించి అమ్మవారికి రంగనాలు కట్టి వేదమంత్రాలతో శాస్త్రవేత్తంగా కళ్యాణం నిర్వహించారు. కళ్యాణ అనంతరం అర్చకులు శ్రీ గోదాదేవి రచించిన అది పాశు రాలను పాటిస్తూ వారనమాయిరం కదులు నిర్వహించారు. చివరగా నివేదన మంగళహారతితో కళ్యాణ వేడుక ముగిసింది. కార్యక్రమంలో ఆలయ మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, తిప్పర్తి జడ్పిటిసి పాశం రామ్ రెడ్డి, నల్గొండ జడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య పట్టణ అధ్యక్షులు గు మ్మల మోహన్ రెడ్డి, దేవాలయ అర్చకులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సర్పంచ్‌ల పదవి కాలం పొడిగించాలి

- జాజుల లింగంగౌడ్



నవతెలంగాణ-మిర్యాలగూడ

సంక్రాంతి కానుకగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సర్పంచుల యొక్క పదవీ కాలాన్ని పొడిగించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 1న ప్రస్తుత సర్పంచ్ ల పదవీకాలం ముగుస్తుందని అందువలన ఎన్నికలు ఇప్పట్లో జరిగే అవకాశం లేనందున మరల ఎన్నికలు జరిగే వరకు సర్పంచ్ ల పదవి కాలం పొడిగించి సర్పంచ్ లను ఆదుకోవాలని ఈ సందర్భంగా ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు.సర్పంచ్?లు అప్పులు తెచ్చి ఊర్లలో అభివృద్ధి పనులు చేపించారని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నుంచి బిల్లులు విడుదల చేయకపోవటంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. బిల్లులు రాక కొందరు సర్పంచ్ లు ఆత్మహత్యలు కూడా చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికి ప్రతి సర్పంచ్ కి రూ.5 లక్షల నుంచి రూ.30లక్షల వరకు బిల్లులు బకాయిలు ఉన్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు, రాంబాబు యాదవ్, నాగరాజు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

వెంకటేశ్వర్ల స్వామి కల్యాణ మహొత్సవంలో ఎమ్మెల్యే

నవతెలంగాణ-దేవరకొండ



పట్టణంలో ఆదివారం గరుడాద్రి శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహొత్సవంలో ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను స్వామి వారి శాలువతో ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, ఎంపీపీ జానుయాదవ్. పీసీసీ పార్లమెంట్ కో ఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ లు ముక్కమల్ల వెంకటయ్య, శిరందాసు కృష్ణయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్త్య దేవేందర్ నాయక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండీ. యునుస్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, వడ్త్య వెంకటేష్ నాయక్, శ్రీశైలం యాదవ్. నేతాల శ్రీనివాస్ యాదవ్. పొన్నబోయిన సైదులు, ఎంపీటీసీలు, బిక్కు నాయక్. నారాయణ నాయక్, మాజీ ఎంపీటీసీ లు బిక్కు నాయక్. గడ్డం వెంకటయ్య, మహాలక్ష్మయ్య, భరత్ కుమార్, అంకూరి శివ పాల్గొన్నారు.

స్వచ్ఛంద సేవలో లయన్స్ క్లబ్ ముందంజ

నవతెలంగాణ-శాలిగౌరారం

సమాజంలో పేద ప్రజలకు సేవ చేయడంలో లయన్స్ క్లబ్ ముందంజలో ఉందని లయన్స్ క్లబ్ జిల్లా ఫస్ట్ వైస్ గవర్నర్ యారాల ప్రభాకర్ రెడ్డి అన్నారు. శాలిగౌరారం మండల కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చైత్ర ఫౌండేషన్ చైర్మెన్ యంగళి రామకృష్ణ గౌడ్ సహకారంతో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి మాట్లాడారు. ముగ్గుల పోటీలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించిన నిమ్మల రాధికకు, నిమ్మల రమాదేవికి, బుడిగ విజయ కు నగదు పారితోషికం తో పాటు శారీ, మెమోటోస్ అందజేశారు. పోటీలో పాల్గొన్న ప్రతీ ఒక్కరికి చీరలు అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జిల్లా ప్రతినిధి కోడే సతీష్, చైత్ర ఫౌండేషన్ చైర్మెన్ యంగళి రామకృష్ణ గౌడ్,జడ్పీటీసీ ఎర్ర రణీల-యాదగిరి, జోనల్ చైర్మెన్ రావిరాల అశోక్, ఎర్ర శంభులింగా రెడ్డి చార్టర్ ప్రసిడెంట్ బుడిగె శ్రీనివాసులు, క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి మారం వేణుగోపాల్ రెడ్డి, బచ్చు ఆంజనేయులు, దునక వెంకన్న, సి ఎం రెడ్డి, మారోజు వెంకటా చారి,దామెర్ల శ్రీనివాస్, వడ్లకొండ బిక్షం,జోగు శ్రీనివాస్, నిమ్మల వీరస్వామి, చిత్తలూరి శ్రీనివాస్,రాపాక రాజు,బట్ట వీరబాబు, మహిళలు పాల్గొన్నారు.

వెలిమినేడు పీఏసీఎస్ చైర్మెన్‌కు సన్మానం

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో ఏకగ్రీవంగా ఎన్నికైనటువంటూ పీఏసీఎస్ ఛైర్మెన్ ఏనుగు రఘుమారెడ్డి, పాల ఉత్పత్తి దారుల సంగం ఛైర్మెన్ మారగొని యాదయ్య యాదవ్ లను సన్మానించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంతటి పారిజాత నర్సింహా గౌడ్ ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ దేశబోయిన మల్లమ్మ, గ్రామశాక అధ్యక్షులు సుర్కంటి సత్తిరెడ్డి,చిర్రగోని శ్రీశైలం ,కొంపల్లి వెంకటరెడ్డి,బోంతల అంజిరెడ్డి,చీమల వీరేశం,అంతటి రాజు,ఖాజపష, ఏనుగు పద్మారెడ్డి,నాతి బీక్షమయ్య కాటం సత్తయ్య,గోలి గణేష్ ,దేశబోయిన మల్లేష్, చిర్రగోని శ్రీశైలం, గుండేపురి చంద్రయ్య,గుర్రం జంగయ్య,సర్కాంటి శంకర్ రెడ్డి,చిర్రాగోని గణేష్, గోలి నరేష్,ఉమ్మెంతల శివ ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు ముగ్గుల పోటీలు

నవతెలంగాణ-నకిరేకల్

వాసవి క్లబ్ నకిరేకల్ ఆధ్వర్యంలో రీజియన్ చైర్మన్ దేవరశెట్టి సత్యనారాయణ పర్యవేక్షణలో గోదావరి నెయ్యి వారి సహకారంతో గుడిపాటి ఫంక్షన్ హాల్ లో సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీ, పతంగుల పోటీ నిర్వహించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ మురారిశెట్టి ఉమారాణి కృష్ణమూర్తి , వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ బ్రహ్మదేవర పద్మ కృష్ణమూర్తి, బొల్లం శోభారాణి కృష్ణమూర్తి, గోదావరి నెయ్యి కంపెనీ ప్రతినిధి బుద్ధ భాను తేజ పరిశీలన చేసి ప్రథమ, ద్వితీయ, తృతీయ, తొమ్మిది మందిని కన్సోలేషన్ విజేతలుగా ఎంపిక చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం సతీమణి పుష్ప విచ్చేసి విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఉప్పల శివకృష్ణ, గజ్జల రామకృష్ణ, పాలవరపు వెంకట శ్రీనివాసులు, ఉప్పల వెంకటరమణ, బొల్లం కృష్ణమూర్తి , గుడిపాటి రవి, వజ్రపు సంతోష్ కుమార్, వాడకట్టు రాధిక , కందగట్ల భవాని, శర్విరాల శ్రీలత పాల్గొన్నారు.

క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి

నవతెలంగాణ-దేవరకొండ

క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని పీసీసీ సభ్యులు, చిత్రియల పిఏసీఎస్ చైర్మన్ జాల నర్సింహారెడ్డి అన్నారు. ఆదివారం దేవరకొండ మండలం మైనంపల్లి గ్రామంలో గత 10 రోజులుగా జరుగుతున్న కొర్ర రమేష్ నాయక్ స్మారక క్రికెట్ పోటీలు ఆదివారం ముగింపు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ పోటీలో ప్రథమ బహుమతి మల్లెపల్లి గెలుపొందగా, ద్వితీయ బహుమతి రామన్న యూవసేన టీం మైనంపల్లి దక్కించుకున్నారు. ఈకార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నేతలు కొండూరు పవన్, లెండల మోహన్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొర్ర రాంసింగ్ నాయక్, ఉప సర్పంచ్ వెంకట్, మకట్, సుమన్, కుమార్, తిరుపతి, విజయ్, సంతోష్, బద్దు, నగేష్, వెంకటేష్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.



సంక్రాంతి ముగ్గులు అదుర్స్

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

నార్కట్‌పల్లి పట్టణంలో కనుమ, భోగి, సంక్రాంతి పండుగ సందర్భంగా ఆదివారం మహిళలు ఇంటి ముందర రంగు రంగుల రంగవల్లికలు, ముగ్గులతో అలంకరించారు.

అలరించిన భోగిమంటలు..

భోగి పర్వదిన పురస్కరించుకొని ఆదివారం నార్కట్‌పల్లి పట్టణంలో ఉదయాన్నే అరిష్టాలు తొలగిపోయి అందరికీ భోగభాగ్యాలు కలగాలని కోరుతూ భోగి మంటలు వేసుకోవడం కనిపించింది. పెద్దలు, పిల్లలు, ఆడ, మగ తేడా లేకుండా సంబరాల్లో పాల్గొన్నారు.



చండూరులో ఘనంగా భోగి వేడుకలు

నవతెలంగాణ-చండూరు

పట్టణ కేంద్రంలో భోగి పర్వదిన వేడుకలను ఆదివారం అత్యంత ఘనంగా ప్రజలు నిర్వహించుకున్నారు. పట్టణంలో పలుచోట్ల భోగి మంటలు వేసుకొని ఒకరికొకరు శుభాకాంక్షలు చెప్పుకున్నారు. రావిరాల బజార్లో చిన్నారులు వివిధ వేషధారణలో అందరినీ ఆకట్టుకున్నారు. మహిళలు భోగిమంటల చుట్టూ ఉత్సాహంగా గడిపారు. ఇండ్ల ముందర పలువురు మహిళలు వేసిన ముగ్గులు అందర్నీ ఆకట్టుకున్నాయి.



పూర్వ విద్యార్థుల ఔదార్యం

నవతెలంగాణ-నకిరేకల్

కుటుంబ పోషణ భారమై ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతోన్న స్నేహితురాలు దుస్స పరమేశ్వరికి నకిరేకల్ మండలం చందుపట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1996-97 బ్యాచ్ పూర్వ విద్యార్థులు రూ.28,500ల ఆర్థికసాయం చేసి ఆపన్నహస్తం అందించారు. కార్యక్రమంలో అల్లి సైదులు, కోట్ల సాగర్, జిల్లా కరుణాకర్, ఎం. రమాదేవి, ఎస్. స్వప్న, సునీత, చొల్లేటి ఉపేంద్రాచారి, గొడ్డేటి పురుషోత్తం, గంజి శంకర్, సీహెచ్. సైదులు, తవిడబోయిన సైదులు, గుండాల వెంకన్న, వడ్డెబోయిన సైదులు, శైలజారాణి, గాదె శ్రీను, కే. వెంకన్న, పిల్లి సోమయ్య, వేణుమాధవ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా భోగి వేడుకలు

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల మండలం పెద్ద కాపర్తి గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా, ప్రతి ఇంటా భోగా భాగ్యాలు కలుగాలని రైతుల పంటలు చేతికి వచ్చి రైతుల ఇంట సిరులు కురావలని తెల్లవారుజామున రంగు రంగుల రంగవల్లులు వేసి, పాత వస్తువుల తో భోగి మంటలు వేసి, తెలుగు సంప్రదాయం ఉట్టిపడేలా గంగిరెద్దుల ఆట కోలాహలంగా, పూజలు నిర్వహించి భోగి మంటలు కాల్చడం జరిగింది. అందరూ సుఖసంతోషాలతో ఉండాలని, రైతులు సుభిక్షంగా ఉండాలనే సంకల్పంతో పెద్ద కాపర్తి గ్రామంలో భోగి మంటలు, కాలనీలో గంగిరెద్దుల ఆటలు కాలనీ వాసులనుఆకట్టుకుంది, చిట్యాల పట్టణంలో భోగిమంటలు కార్యక్రమంలో 9వ వార్డు కౌన్సిలర్ బెల్లీ సత్తయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం పాటి నరసింహం ,లేటెస్ట్ రవి, నీలకంఠం నరేష్, ఏర్పుల నరసింహ, నీలకంఠం లింగస్వామి, ఓర్సు శ్రీను, ఏర్పుల వెంకటేశం, గుండెబోయిన నరసింహ, గుండెబోయిన మహేష్, మోర నరేష్, బైరబోయిన బిక్షం, దూదిగాం కోటయ్య దూదిగా అంజయ్య, అమనగంటి ఆంజనేయులు, తోటకూరి బాలమల్లు, కాటం రాములు, రాపోలు శంకర్, తదితరులు పాల్గొన్నారు.

'ఆరు'తో పాటూ.. మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు

- రూ.100 కోట్ల వ్యయంతో రోడ్డు పనులకు త్వరలో శంకుస్థాపన
- యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్టుపై ఎంక్వయిరీ
- మహిళలకు ఉచిత ప్రయాణాన్ని కల్పిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వనిదే
- విలేకరుల సమావేశంలో రోడ్డు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం ఆరు గ్యారెంటీలను అమలు చేయడంతో పాటు మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు ప్రారంభిస్తాం. నల్లగొండ, ముషంపల్లి, కన్నేకల్ మీదుగా తిప్పర్తి వెళ్లేలా 100 కోట్ల రోడ్డుపనులకు త్వరలోనే శంకుస్థాపన చేస్తాం. మా ప్రభుత్వం ఏర్పడ్డాక మొదటి పండుగ సంక్రాంతి. రాష్ట్ర ప్రజలు పాడి పంటలతో, రైతులు సుఖ సంతోషాలతో ఉండాలని దేవుడిని ప్రార్థిస్తున్న అని రాష్ట్ర రోడ్లు భవనాల, సినిమా టోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నాడు తన క్యాంపు కార్యాలయంలో మంత్రి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం వచ్చాక ప్రజాభవన్ ద్వారా ప్రజాపాలన నిర్వహిస్తున్నాం. రాష్ట్రంలో ప్రజాపాలన కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వంద రోజులలో అన్ని పథకాలను అమలు చేస్తామని తెలిపారు. పండుగ సందర్భంగా పేదింటి ఆడబిడ్డలు బస్సుల్లో ఫ్రీ సౌకర్యం ద్వారా సొంత గ్రామాలకు వెళ్లారని తెలిపారు. ఆర్టీసీ బస్సులలో 30 లక్షల మంది మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తున్న ఘనత రాష్ట్ర ప్రభుత్వానిదే అన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ తో పాటు ఇందిరమ్మ ఇండ్లు, గ్యాస్ సిలిండర్ల సబ్సిడీకి చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. గ్రామ సభలలోనే లబ్ధిదారుల ఎంపిక చేస్తామని స్పష్టం చేశారు. నల్లగొండ జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులు అన్నీ పూర్తి చేస్తామని అన్నారు. మహాత్మా గాంధీ యూనివర్సిటీలో 10 కోట్ల రూపాయలతో హాస్టల్ నిర్మాణం, గుండ్లపల్లి నుండి రేగట్ట వరకు 30 కోట్లతో డబుల్ రోడ్డు పనులు ప్రారంభం, ధర్వేశిపురం వయా దోరేపల్లి, పగిడిమర్రి వరకు రోడ్డు పనులను 34 కోట్లతో ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు.

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఉన్న 12 నియోజకవర్గాలను అందరూ ఆశ్చర్యపడే విధంగా అభివృద్ధి చేస్తామని ఆయన తెలిపారు. యాదాద్రి థర్మల్ పవర్ పాయింట్ ప్రాజెక్టుపై ఎంక్వయిరీ వేయడం జరిగిందన్నారు. నల్లగొండలో డ్రైనేజీ, మిగిలిపోయిన రోడ్లు, ఇటీవల మున్సిపాలిటీలో విలీనం చేసిన చర్లపల్లి, మర్రిగూడెం, అర్జాల బావి లో అన్ని పనులు చేయిస్తామని ఆయన వివరించారు.

ఉమ్మడి నల్లగొండ జిల్లా నే కాకుండా తాను ఇన్చార్జిగా వ్యవహరిస్తున్న ఖమ్మం జిల్లా, అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పెండింగ్ పనులను పూర్తి చేయించి రాష్ట్ర అభివృద్ధికి పాటుపడతానన్నారు.

ఈ సమావేశంలో జడ్పిటిసి వంగూరు లక్ష్మయ్య, నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డి, ఇన్చార్జి మున్సిపల్ చైర్మన్ అబ్బగొని రమేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి పండుగ అందరి జీవితాల్లో వెలుగులు నింపాలి



- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణ-నకిరేకల్

భోగి పండుగ సందర్భంగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పట్టణంలోని వారి నివాసం వద్ద భోగి మంటలు, గంగిరెద్దుల ఆట విన్యాసాలను తిలకించి, మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్రాంతి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపాలని, భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించేలా కుటుంబ సమేతంగా సంబురంగా జరుపుకోవాలని అన్నారు. భోగభాగ్యాలు అందించే భోగి పండుగ మనందరి జీవితాల్లోకి నూతన ఉత్తేజం తీసుకురావాలని, ఇంటింటా ఆనందాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. కాగా భోగి పండుగ సందర్భంగా నకిరేకల్ మండలం పాలెం గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయంలో ఎమ్మెల్యే వేముల వీరేశం సతీసమేతంగా స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

గొలుసు దొంగతనం కేసులో నిందితుల అరెస్టు

నవతెలంగాణ-మర్రిగూడ



గొలుసు దొంగతనం కేసులో ఇద్దరు నిందితులను అరెస్టు చేసిన ఘటన ఆదివారం మండల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.సిఐ నవీన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం తిరగండ్లపల్లి గ్రామానికి చెందిన సాటు సునీత, యాదయ్య జనవరి 11వ తేదీ సాయంత్రం నాలుగు గంటల సమీపంలో తిరగండ్లపల్లి గేటువద్ద మండల కేంద్రానికి రావడానికి బస్సు కోసం ఎదురు చూస్తున్న తరుణంలో మర్రిగూడ వైపు స్కూటీపై వస్తున్న నిందితులైన భార్యభర్తలుగు సభావత్ వెంకటేష్, సభావత్ కుమారి మర్రిగూడ వెళ్లే దారి ఎటు అని సునీతను అడిగి ఆమెను స్కూటీపై ఎక్కించుకున్నారు. ఎరగండ్లపల్లి పత్తిమిల్లు సమీపానికి రాగానే స్కూటీ ఆపి ఆమె మెడలోంచి 3.5 తులాల పుస్తెలతాడు, 1.5 తులాల నల్లపూసల తాడు గుంజుకొని పారిపోయారు. అదే రోజు సునీత పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా పోలీసులు నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. కాగా ఆదివారం మండలంలోని సరంపేట ఎక్స్‌రోడ్ వద్ద పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా అదే సమయంలో స్కూటీపై వస్తున్న నిందితులు పోలీసు వాళ్ళను చూసి పారిపోవడానికి ప్రయత్నిస్తుండగా పోలీసులు వెంబడించి వారిని పట్టుకున్నారు. వారిని విచారించగా సాటు సునీత నుండి ఐదు తులాల బంగారం తీసుకున్నామని ఒప్పుకోవటంతో ఇద్దరు నిందితులపై కేసు నమోదు చేసినట్టు ఆయన తెలిపారు.నిందితులు సంతోష్ నగర్ హైదరాబాద్ కు చెందినవారని,చెడు వ్యసనాలు అలవాటు పడి ఇలాంటి నేరాలకు పాల్పడుతున్నారని సీఐ నవీన్ కుమార్ పేర్కొన్నారు. సిఐ నాంపల్లి ఆధ్వర్యంలో కేసును త్వరగా చేదించినందుకు ఎస్సై కే రంగారెడ్డిని,పోలీస్ సిబ్బందిని ఎస్పీ చందన దీప్తి అభినందించినట్లు ఆయన పేర్కొన్నారు.ఆయన వెంట ఎస్సై కే.రంగారెడ్డి, ఏఎస్ఐ వెంకటేశ్వర్ రెడ్డి,సిబ్బంది సైదులు,రమేష్, వహీద్,శ్రీనివాస్ ఉన్నారు.

క్యాలెండర్ పంపిణీ

నవతెలంగాణ-రాజాపేట



రాజాపేట లో ముస్లిం సోదరులకు ప్రభుత్వవిప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించగా ఆదివారం రాజాపేటలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అంకతి బాలయ్య, రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు గౌట్ లక్ష్మణ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మేడ్మెట్టి సురేష్ రాంగళ్ళ శీను కాకల భరత్ సున్నం బట్టి రాజు వరిమడ్ల కనకయ్య రమేష్ గాండ్ల ప్రకాష్ ముస్లిం సోదరులు గోరెమియ బాబర్ జానీ అయ్యాస్ తాబేలు జాంగిర్ ముబరక్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ క్రీడలే రాష్ట్రస్థాయికి పునాది

నవతెలంగాణ-మునుగోడు



గ్రామీణ స్థాయి క్రీడలే రాష్ట్రస్థాయి క్రీ డలకు పునాది అవుతాయని మునుగోడు ఇంచార్జ్ ఎస్ఐ నవీన్ కుమార్ అన్నారు. ఆదివారం మండలంలోని కల్వకుంట్ల గ్రామంలో ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహి ంచిన గ్రామస్థాయి క్రీడా పోటీ ప్రారంభో త్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో తమ ప్రతిభను ప్రత్యేకతను కనబరిస్తే యువతకు ప్రజలలో మంచి గుర్తింపు పెరుగుతుందని పేర్కొన్నారు .క్రీడలతో మానసిక ఉల్లాసం, ఉత్సాహంతో పాటు శారీరకంగా, మానసికంగా ధృఢంగా ఉండటానికి ఎంతో దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ కలీల్, డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ నాయకులు కట్ట లింగస్వామి, కట్ట వెంకన్న , వరికుప్పల ముత్యాలు, అయితగోని విజయ్, నారగోని నరసింహ, బొందు అంజయ్య, పగిళ్ల మధు, సిహెచ్ బిక్షం, కట్ట ఆంజనేయులు, పి యాదయ్య, సిహెచ్ ప్రేమ్, బొందు సుందరయ్య, కుక్కల బాలస్వామి, కార్తీక్ తదితరులు ఉన్నారు.

రోడ్డు విస్తరణ... అంతా నా ఇష్టం..

- విస్తరణ పనులు ఎప్పుడు? ఎక్కడ ?చేస్తారు తెలియదు!
- ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు
- నిత్యం కాంట్రాక్టర్‌కు ఆర్ అండ్ బి అధికారులకు వాగ్ వివాదం
- మూసా పద్ధతిలో విద్యుత్ ఆధునికరణ..
- దుమ్ము భరించలేకుండా ఉన్నాం



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

నార్కట్ పల్లి పట్టణంలో పాత జాతీయ రహదారి 9 విస్తరణ పనులు ఆగుతూ సాగుతూ నత్తకు నడకకు నేర్పే విధంగా కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంతో రోడ్డు విస్తరణ అంతా నా ఇష్టం అన్నట్లుగా కొనసాగుతుంది. పట్టణంలో 16 కోట్ల రూపాయలతో రోడ్డుపనులు విస్తరణ చేసేందుకు గత ఏడాది మే నెలలో ప్రారంభమైన పనులు నేటికీ సగం పనులు కూడా పూర్తికాలేదు. రహదారికి రెండు వైపులా డ్రైనేజీ నిర్మాణం చేసిన తర్వాత రోడ్డును త్రవ్వి నూతన రోడ్డు పనులు చేయాల్సి ఉండగా అవేమి పట్టని కట్రాక్టర్ తనకు ఏది తోస్తే అది చేయడం సగం మధ్యలోనే వదిలేయడం పరిపాటిగా మారింది.

విస్తరణ పనులు ఎప్పుడు? ఎక్కడ ?చేస్తారు తెలియదు!

నార్కట్ పల్లి పట్టణంలోని రెడ్డయ్య ఫ్యాక్టరీ దగ్గర నుంచి కామినేని వై జంక్షన్ వరకు రహదారి విస్తరణ పనలు మధ్యలో డివైడర్ తో ఏర్పాటు చేసి బటర్ ఫ్లై లైట్లతో కరెంటు స్తంభాల ను ఏర్పాటు చేయాల్సి ఉంది. రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీ నిర్మాణం కూడా చేపట్టాల్సి ఉంది. కాంట్రాక్టర్ తనకు ఇష్టం వచ్చిన విధంగా వ్యవహరిస్తూ ఎప్పుడు ఎక్కడ పనులు చేస్తారో ఎక్కడ వదిలేస్తారు తెలియని పరిస్థితి. అధికారుల పర్యవేక్షణ నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రజా ప్రతినిదుల ఒత్తిడి ఉన్నప్పటికీ కాంట్రాక్టర్ చీమకుట్టినట్లుకూడా లేదు. ప్రస్తుతం హైదరాబాద్ రోడ్డు వై జంక్షన్ నుంచి పల్లె ప్రకృతి వనం సమీపం వరకు రోడ్డు మధ్యలో డివైడర్ నిర్మాణం రెండు ఇరువైపులా బిటి రోడ్డు నిర్మాణం చేసి వదిలేసారు. ఈ రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజ్ నిర్మాణం చేయకుండానే వదిలేశారు. పట్టణ సెంటర్లో కొంతమేరకు నిర్మాణం పూర్తి చేసి షాపుల ముందు వదిలేశారు. అమ్మనబోలు చౌరస్తా నుంచి రిలయన్స్ వరకు ఒకవైపు బీటీ రోడ్డు చేశారు మధ్యలో డివైడర్ పనులు ఇంకా ప్రారంభించ కుండానే బీటీ రోడ్డు పనులు చేస్తున్నారు. ఎక్కడ ప్రారంభిస్తారు ఎక్కడ వదిలేస్తారు ఆ కాంట్రాక్టర్ కి అధికారులకే తెలుసని ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు.

ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు

గతంలో ఏడు పిట్ల రోడ్డు ఉండేది.రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్న క్రమంలో 18 ఫీట్లకు పొడిగించడంతో రోడ్డుకు పక్కన ఉన్న ట్రాన్స్ ఫార్మర్లు.. రోడ్డుకు దగ్గరగా ఉన్నాయి. విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు..కు కంచే కూడా ఏర్పాటు చేయకపోవడం పోవడంతో ప్రమాదకరంగా మారిపోయాయి. రోడ్డుకు సమీపాన ఉండడంతో మూగజీవులకు, ద్విచక్ర వాహనదారులకు ప్రమాదకరంగా మారింది.

నిత్యం కాంట్రాక్టర్‌కు ఆర్‌అండ్‌బీ అధికారులకు వాగ్వాదం

రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్న క్రమంలో కాంట్రాక్టర్ తనకు ఇష్టం వచ్చిన విధంగా పనిచేస్తుండడంతో నిత్యం పర్యవేక్షణలో ఉన్న ఆర్ అండ్ బి డి విజనల్ ఇంజనీర్ అసిస్టెంట్ ఇంజనీర్ తో నిత్యం కాంట్రాక్టర్ కు ఆర్ అండ్ బి అధికారులకు వాగ్ వివాదం చోటు చేసుకుంటుంది. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం, వ్యవహారంతో ఉన్నత అధికారులకు తలనొప్పిగా మారింది.

మూసపద్ధతిలో విద్యుత్ ఆధునికరణ

రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా రోడ్డు వైపులా ఉన్న పాత కరెంటు స్తంభాలను తొలగించి నూతన స్తంభాలను ఏర్పాటు చేస్తున్న క్రమంలో మూసా పద్ధతిన కొనసాగించేందుకు కాంట్రాక్టర్ ప్రణాళిక రూపొందించారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న స్తంభాలు పకృతి వైపరీత్యాలు, రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు కరెంటు స్తంభాలు ధ్వంసం కాకుండా ఏ లాంటి ప్రమాదం జరగకుండా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో టవర్స్ ఏర్పాటు చేయాల్సి ఉండగా నిధుల లేమీ సాకుతో సిమెంటు కరెంటు స్తంభాలను ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు.



దుమ్ము భరించలేకుండా ఉన్నాం: వ్యాపారి మంద మారయ్య

రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్న క్రమంలో కాంట్రాక్టర్ కనీస నిబంధనలు పాటించకపోవడంతో రోడ్డుపై దుమ్ము ధూళితో ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని దుమ్ము భరించలేకుండా ఉన్నామని రోడ్డుపై ఉన్న చిరు వ్యాపారి మంద మారయ్య ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కంటి తుడుపు చర్యలాగా రోడ్డుకు మధ్యలో ట్యాంకర్లతో నీటిని చల్లుతున్నట్లు చేయడం పరిపాటిగా మారిపోయింది. గత ఏడు నెలలుగా రోడ్డుపై దుమ్ము ధూళి ప్రజల జీవనం ప్రమాదంలో పడిందని పట్టణ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. త్వరితగతిన రోడ్డు పనులు పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

భారత్ జోడో న్యాయ్ యాత్ర విజయవంతం కావాలని ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-చిట్యాలటౌన్

మణిపూర్ నుంచి మహారాష్ట్ర వరకు చేపడుతున్నటువంటి భారత్ జూడో న్యాయ్ యాత్ర విజయవంతం కావాలని పెద్దకాపర్తి గ్రామ శాఖ అధ్యక్షుడు నీలకంఠం లింగస్వామిఆధ్వర్యంలో ఆదివారం గ్రామంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డిసిసి ఉపాధ్యక్షుడు కందిమల్ల శిశిపాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకన్న, ఆమనగంటి ఆంజనేయులు,ఎదుల అజిత్ రెడ్డి, ఏర్పుల నరసింహ, బైరబోని బిక్షం, ఏర్పుల కృష్ణ, ఓర్సు శ్రీను, చలమల్ల మధుసూదన్ రెడ్డి, సాగర్ల నాగరాజు, నీలకంఠం నరేష్,గంటరవీందర్ రెడ్డి,బడే లింగయ్య, నూతి వెంకటేశం, ఏర్పుల యాదయ్య, ఏర్పుల రవి, భైరబోయిన బిక్షం, ఆమనగంటి ఆంజనేయులు, ఏర్పుల కృష్ణ,యువజన నాయకులు నూతి తిరుమలేష్, అమనగంటి మహేష్,తదితరులు పాల్గొన్నారు

గౌడ నూతన కార్యవర్గ సభ్యులను సన్మానించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ- చిట్యాలటౌన్



చిట్యాల పట్టణ గౌడ కార్యవర్గ సభ్యులను ఆదివారం రోజున నకిరేకల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం చిట్యాల గౌడ సంఘం అధ్యక్షుడు మారగోని రమేష్ ను సన్మానించినారు . ఈ కార్యక్రమంలో చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సీనియర్ నాయకులు మారగోని ఆంజనేయులు గౌడ్ పాల్గొన్నారు ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ గౌడ్ ,కోశాధికారి రేగులగడ్డ నరసింహ గౌడ్, ఉపాధ్యక్షులు ఉయ్యాల మల్లేష్ గౌడ్ , కాసుల సత్యనారాయణ గౌడ్, మేకల సురేష్ గౌడ్ మరియు పెద్ద గౌడ్ మేకల శివ గౌడ్,యూత్ అధ్యక్షులు మారగోని శ్రవణ్ గౌడ్, సహాయ కార్యదర్శులు , కార్యవర్గ సభ్యులు కాసుల శంకర్ గౌడ్, బొడ్డు శంకర్ గౌడ్ ,పాలకూరి వెంకన్న గౌడ్, నేలపట్ల సంతోష్ గౌడ్, కొంపెల్లి శ్రీనివాస్ గౌడ్, కళ్లెం నరేందర్ గౌడ్ , తోర్పునూరు మల్లేష్ గౌడ్ , పంతంగి కరుణాకర్ గౌడ్, సైదులు సార్ గౌడ్ , కునూరి మధు గౌడ్, నాతి శ్రీకాంత్ గౌడ్ మొదలు గారు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి కోమటిరెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



సాంస్కృతి, సాంప్రదాయాలకు నిలయమైన సంక్రాంతి పండుగను తెలుగు ప్రజలంతా సంతోషంగా జరుపుకోవాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు.సంక్రాంతి పండుగ ప్రతి ఒక్కరి జీవితాలలో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. పాడి పంటలతో రైతులంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు.

విజయవంతమైన సంక్రాంతి సంబరాలు

నవతెలంగాణ-భువనగిరి

జాతీయ యువజన దినోత్సవం పురస్కరించుకొని యువజన సంఘాల సమితి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిట్ట రాధమ్మ ఫౌండేషన్ సహకారంతో బోనగిరి సిఎస్ఎస్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ప్రారంభమైన సంక్రాంతి సంబరాలు జిల్లా స్థాయి గ్రామీణ క్రీడలు విజయవంతమయ్యాయి. ఆదివారం ఈ ముగింపు సంబరాలలో తెలంగాణ ఉద్యమకారుడు జిట్ట బాలకృష్ణ రెడ్డి మాట్లాడారు మూడు రోజులుగా క్రీడలు సంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనడానికి వచ్చిన ప్రజలకు చూడడానికి వచ్చిన వారికి కృతజ్ఞతలు తెలిపారు మన సంస్కృతిని మన సాంప్రదాయాలను కాపాడవలసిన బాధ్యత అందరిపై ఉందన్నారు . ప్రభుత్వము తెలంగాణ వ్యాప్తంగా సంక్రాంతి సంబరాలను నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి జిల్లా వ్యాప్తంగా ప్రజలు క్రీడాకారులు పెద్ద ఎత్తున తరలి వచ్చాయి అక్కడ ఏర్పాటు చేసిన స్టాక్ ప్రజలను ఆకట్టుకున్నాయి. ఆదివారం చివరి రోజు పతంగుల పోటీ ముగ్గుల పోటీ క్రీడలు సాంస్కృత కార్యక్రమాలు నిర్వహించారు. తెలంగాణ ఉద్యమ నాయకులు ప్రజా యుద్ధనౌక ఏపూరి సోమన్న కవి గాయకుడు డాక్టర్ దరువు ఎల్లన్న తో పాటు గాయకులు విచ్చేసి పాటలు పాడారు. కబడ్డీ,వాలీబాల్ ,ఖో ఖో, గిల్లిదండ, రింగ్‌బాల్ , తాడుబొంగరం, వనగండ్లు, అష్ట చెమ్మ, పచ్చిస్, తొక్కుడుబిళ్ల,లెమన్ స్పూన్, మ్యూజికల్ చైర్స్, చెస్, క్యారమ్ బోర్డు,గంగిరెద్దుల పాటలు పాడారు ముగ్గుల పోటీలు నిర్వహించి వారికి బహుమతులు అందజేశారు.

సంక్రాంతి ముగ్గుల పోటీలు

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్



సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని యాదగిరిగుట్ట మండలం పెద్దకం దుకూరు ఆదివారం, సిపి ఐఎం పెద్ద కందుకూరు గ్రామ శాఖ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ఆవరణలో మహిళలకు ముగ్గుల పోటీ నిర్వహించారు. పోటీలో గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రధానోత్సవం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభకు శాఖ కార్యదర్శి కాలే స్వామి అధ్యక్షత వహించారు. సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగ నరసింహులు మాట్లాడుతూ సిపిఎం పార్టీ ప్రజా సమస్యల పైన పోరాటాలు నిర్వహిస్తూనే సామాజిక ఆర్థిక సంస్కృతిక రంగాల్లో పనిచేస్తుందని చెప్పారు. మహిళల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలుగులోకి తెచ్చేందుకు ఈ పోటీలు ఉపయోగపడతాయని అన్నారు. ముగ్గుల పోటీలో గెలుపొందిన విజేతలు చందన ప్రదమ బహుమతి, ద్వితీయ బహుమతి శ్రావణి, తృతీయ బహుమతి వర్ష, సత్యలక్ష్మి గెలుపొందారు. పాల్గొన్న వారందరికీ ప్రోత్సాహక బహుమతులు ఇచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బబ్బురి పోశెట్టి, సర్పంచ్ భీమగాని రాములు గౌడ్, నాయకులు పత్తి నరసింహులు, జమ్ము వెంకటేష్, కాలే రాజు, కోడూరు సిద్దులు, కాల్లే బాలరాజు, గవల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ఫ్యానుకు ఉరేసుకుని వ్యక్తి మృతి

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

చౌటుప్పల్ మండలం చిన్న కొండూరు గ్రామానికి చెందిన చింతల కిరణ్(26) తండ్రి రాములు. టైల్స్ పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. సంక్రాంతి పండుగ ఆదివారం ఉదయం 11:30 గంటల సమయంలో భార్యతో గొడవపడి మనస్తాపం చెంది ఇంట్లోనే ఎవరు లేని సమయంలో చీరతో ఫ్యానుకు ఉరేసుకుని మృతి చెందినాడు. మృతునికి కుమారుడు చింటూ 1సంలు, కుమార్తె 11 రోజుల పాప ఉంది. మృతుని తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని సబ్ ఇన్‌స్పెక్టర్ యాదగిరి తెలిపారు.

'పార్లమెంటు ఎన్నికల్లో మెజార్టీతో గెలుస్తాం'

నవతెలంగాణ-ఆలేరుటౌన్



తెలంగాణ రాష్ట్రంలో రానున్న పార్లమెంట్ ఎన్నికలలో మెజార్టీ పార్లమెంటు స్థానాలను గెలుపొందుతామని, టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు చామల కిరణ్‌కుమార్ రెడ్డి అన్నారు. ఆలేర్ పట్టణంలో ఆదివారం ఆయన నవతెలంగాణతో మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం నిచ్చేయంతో పని చేస్తుందని, ఆర్ గ్యారంటీ పథకాలను ప్రభుత్వం కచ్చితంగా అమలు చేస్తుందన్నారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. శ్రీగోదాదేవి , లక్ష్మీదేవి సాహిత రంగనాయక ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ, పీఏసీఎస్ డైరెక్టర్ కే సాగర్ రెడ్డి, ఎంపీటీసీ ఆరే ప్రశాంత్, కాన్రాజు శివశంకర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు పంపిణీ

నవతెలంగాణ-వలిగొండరూరల్

మండలంలోని పహిల్వాన్ పురంకు చెందిన ఏ జె ఆర్ ఫౌండేషన్ సౌజన్యంతో వృద్దులు గంగదారి బిక్షపతి, గంగ దారి నర్సమ్మ , బండారి మీనమ్మ, ఎరుకల ఎల్లమ్మ, దొడ్డి నరసమ్మ అండగా ఉండాలనే సంకల్పంతో సంక్రాంతి సందర్భముగా నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు.అనంతరం మండల కేంద్రానికి చెందిన గొలుసుల భాస్కర్ ఇటీవల అనారోగ్యానికి గురై మృతిచెందడంతో వారి కుటుంబానికి ఆదివారం 10 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో దోగిపర్తి సంతోష్, అశోక్, ఏ జ్ ఆర్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నారసింహుని సన్నిధిలో డీజీపీ

నవతెలంగాణ-యాదగిరిగుట్ట



యాదగిరి శ్రీ లక్ష్మి నర్సింహ స్వామి ని ఆదివారం తెలంగాణ డిజిపి రవి గుప్తా దంపతులు మరియు ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ డిపార్ట్మెంట్ ఏపీ చిరంజీవి చౌదరి దంపతుల తో పాటు మల్కాజ్గిరి ఎంఎల్ ఏ మర్రి రాజశేఖర్ రెడ్డి లు దర్శించుకున్నారు. ఆలయ సాంప్రదాయ ప్రకారం కార్యనిర్వహణాధికారి మరియు డిసిపి లు ఆలయ మర్యాదలతో దర్శనం కల్పించి శ్రీ స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

నవతెలంగాణ-భువనగిరిరూరల్



గుర్తుతెలియని మగ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని రాయగిరి సమీపంలో మల్లన్న గుడి ప్రాంతంలో ఆదివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సుమారు 35 నుండి 40 సంవత్సరాల వయసు గల వ్యక్తి భిక్షాటనం చేసుకొని జీవించేవాడిలా పైకి కనపడుచున్నాడనీ, ఇతను నలుపు, తెలుపు గీతలు కల షర్ట్, తెలుగు,గులాబీ రంగు గల టవల్, ఎరుపు రంగు నెక్కరు ధరించి ఉన్నాడు. అందజా నిన్న ఇతను చనిపోయి ఉండవచ్చునీ, ఆదివారం ఉదయం అందజా 10 గంటలకు స్థానికులు చూసి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో మృతదేహాన్ని భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు భువనగిరి రూరల్ యస్ ఐ వి సంతోష్ కుమార్ తెలిపారు. మృతుని ఆచూకీ వివరాలు ఎవరికైనా తెలిస్తే భువనగిరి రూరల్ యస్ ఐ నెంబర్-8712662472, భువనగిరి రూరల్ పోలీస్ స్టేషన్-8712662733 గల నెంబర్లకు సంప్రదించాలని కోరారు.

క్యాలెండర్ ఆవిష్కరించిన చామల కిరణ్ కుమార్‌రెడ్డి



నవతెలంగాణ-భువనగిరిరూరల్

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం దీప్తి హోటల్ నందు 2024 నూతన సంవత్సర క్యాలండర్ (కాలమని)ని హీరేకర్ శ్రీను ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్యాలండర్‌ను టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు చామల కిరణ్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరికీ భోగి, సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి 6 గ్యారంటీలను అతి త్వరలోనే అమలుపరుస్తున్నాం రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించి రాహుల్ గాంధీ గారిని భారత ప్రధాని మంత్రిగా చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో సేవదల్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజు, పన్నలా మల్లికార్జున్ రెడ్డి, తుమ్మూరు సిద్దేష్, సుబ్బురు శ్రీశైలం, చిందం బాలరాజు, ఉపేందర్, విక్రమ్, మహేష్ శేఖర్ శ్రీను సాయి వెంకట్ పాల్గొన్నారు.


పంతంగి టోల్ ప్లాజా వద్ద నిర్మానుష్యంగా రోడ్లు

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

చౌటుప్పల్ మండలం పంతంగి టోల్‌ప్లాజా వద్ద హైదరాబాద్ విజయవాడ రహదారిపై ఆదివారం రోడ్లు ఖాళీగా దర్శనమిచ్చాయి. సంక్రాంతి పండుగ సందర్భంగా హైదరాబాద్ నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఆదివారం ఉదయం వరకు లక్షల్లో వాహనాల రద్దీ కొనసాగింది. సంక్రాంతి పండుగ సందర్భంగా హైదరాబాద్ నుంచి పంతంగి టోల్ ప్లాజా వరకు వాహనాల రద్దీతో పండుగకు వెళ్లే ద్విచక్ర వాహనాదారులకు ఇబ్బందులు తప్పడం లేదు.మళ్లీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి వాహనాల రద్దీ 18 తారీకు తర్వాత తిరుగు హైదరాబాద్ ప్రయాణంలో పెరిగే అవకాశం ఉంది.

బీర్ల బ్రదర్స్‌కు ఘనస్వాగతం

నవతెలంగాణ-రాజాపేట



రాజపేట మండలం రఘునాథపురం గ్రామంలో ఆదివారం శ్రీవెంకటేశ్వర స్వామివారి ఆలయంలో జరిగిన కళ్యాణోత్సవ వేడుకలలో పాల్గొనేందుకు వచ్చిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అతని సోదరుడు తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరం ప్రధాన కార్యదర్శి బీర్ల శంకర్ బ్రదర్స్‌కు ఘనంగా స్వాగతం పలికారు. రఘునాథపురం గ్రామంలో జరిగిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో జరిగిన శ్రీ గోదా రంగనాయకుల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ ప్రభుత్వ విప్పు బీర్ల ఐలయ్య, బీర్ల శంకర్ రఘునాథపురం సర్పంచ్ గాడ్పుల్లి శ్రవణ్ గారురఘునాథపురం ఎంపీటీసీ బుడిగ రేణుక పెంటయ్య, శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ట్రస్ట్ చైర్మన్ చింత గింజ రామదాసు, వైస్ చైర్మన్ రాచకొండ స్వామి, బొద్దుల వెంకటేశం, బల్లయాదేశ, వల్లకాటి బాబురావు, చింతపండు శ్రీనివాసు, చింతపండు శ్రీధర్,బింగి రమేష, సామల భాస్కరు, చిన్న పోశయ్య,డొంకన భాస్కరు లు పాల్గొన్నారు. శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దివ్య ప్రసాదాలు స్వీకరించి ముందుగా అర్చక స్వాముల వారి పూర్ణకుంభంతోని స్వాగతం పలికారు.

శ్రీగోదా రంగనాయకుల కల్యాణ మహోత్సవానికి విరాళం

-చమల కిరణ్ కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-రాజాపేట

రాజాపేట మండలం రఘునాథపురం గ్రామంలోని వెంకటేశ్వరస్వామి దేవాలయంలో ఆదివారం జరిగిన శ్రీగోదా రంగనాయకుల కల్యాణ మహోత్సవాని టీపీసీసీ ఉపాధ్యక్షుడు చమాల కిరణ్‌కుమార్ రెడ్డి పాల్గొన్నారు. వెంకటేశ్వర స్వామి గుడికి రూ.50 వేలు విరాళం నగదుగా దేవస్థాన చైర్మెన్‌కి అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట కిసాన్‌సెల్ కార్యదర్శి బుడిగెపెంటయ్య గౌడ్ సర్పంచ్ గడిపల్లి శ్రవణ్ కుమార్ గ్రామశాఖ అధ్యక్షుడు రాజపేట యూత్ అధ్యక్షుడు ఇంజనరేశ్ రాజపేట ఓబీసీ అధ్యక్షుడు బొంతసుధాకర్ మాజీ మార్కెట్ వైస్ చెర్మాన్ లక్ష్మరెడ్డి బింగిరమేష్ చల్లురిపోచయ్య బందెలయదగిరి కొన్నే రామచంద్రం బల్లయదేశ్ డొంకేన బాస్కర్ కలకుట్లసపంత్ చల్లురి యాదగిరి బత్తెమ్ బాలరాజు కలకుట్లకిషన్ బత్తెమ్ అశోక్ తమ్మలి అశోక్ బత్తెమ్ పారుపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు బలమల్లేషం సింగారం గ్రామశాఖ రాంరెడ్డి జల గ్రామశాఖ అధ్యక్షుడు శ్రావణ్ కిరణ్ బత్తెమ్ సాయి కటకం గణేష్ బల్ల మహేష్ బల్లహరీష్ లాలయ్య గోలి కటకంశివ చల్లురుబాను పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి సాయం

నవతెలంగాణ-రాజాపేట

రాజపేట గ్రామంలో ఆదివారం మరణించిన ఆడెపు సత్యం కుటుంబానికి గౌటే వారి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి గౌటే పద్మ లక్ష్మణ్ రూ.5 వేలు సాయం అందించారు. రాజాపేట సర్పంచ్ ఆడెపు ఈశ్వరమ్మ శ్రీశైలం, మాజీ సర్పంచ్ అంకతి బాలయ్య, ఎర్ర గోకుల జస్వంత్, పొట్టబత్తిని వెంకటేష్, నరహరి, ఆడెపు జగన్, జగన్, ఆడెపు గణేష్, పెద్దోళ్ల ప్రభాకర్, రంగోళ్ల శ్రీను, కాకళ్ల ఉపేందర్, ఆడెపు ఉపేందర్, గౌటే అరుణ్, సున్నం బట్టి రాజు, ఎర్ర బాబు, ఎర్రగోకుల సత్తయ్య, యసిత రమేష్, భద్రయ్య, సకినాల చిరంజీవులు, శేఖర్, శ్రీనివాస్, నరేందర్, చంద్రమౌళి, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.